జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 22 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 21 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 91.74కు చేరిన రూపాయి



- ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది.
- రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది.
- ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది.
- పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి.

## మాపై అధిక పన్ను విధించండి

- ప్రపంచ కుబేరుల ఆసక్తికర ప్రతిపాదన
- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి



## ప్రజా భాగస్వామ్యంతోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు



**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అన్నగారి విగ్రహ ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన నీరుకొండ వాసులు**

అమరావతి

రాజధాని అమరావతి ప్రాంతం నీరుకొండలో బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రజా భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఎటువంటి నిధులూ మంజూరు చేయలేదని స్పష్టంచేశారు. జగన్ మాదిరిగా ప్రచార యావ కోసం వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదని, కులాల మధ్య చిచ్చుపెట్టేలా ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై - మిగతా3లో



## కర్ణాటకపై కాషాయ పార్టీ గురి

- రాంమాధవ్‌కు కీలక బాధ్యతలు
- దేశ వాణిజ్య రాజధాని ముంబై మహానగరంలో 28 ఏళ్ల శివసేన ఆధిపత్యానికి ముగింపు పలికిన కమలం పార్టీ
- బెంగళూరులోనూ పాగా వేయాలని ప్లాన్
- మరో నాలుగైదు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికలకు కసరత్తు మొదలు
- బీజేపీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌ను గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా నియమించింది

## గూగుల్ రాక ఏపీ అభివృద్ధిలో ముందడుగు



- అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు రియల్ టైంలో మానిటర్
- మూడో రోజు దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల ఇష్టాగోష్ఠి
- టైమ్ మీడియా, బ్లూమ్‌బెర్గ్, బిజినెస్ టుడే, ఎన్డీటీవీ ప్రతినిధులతో సీఎం ఇష్టాగోష్ఠి

దావోస్

భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పని చేయడం తనకు అలవాటు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ముందుచూపుతో వ్యవహరించి వినూత్నంగా ఆలోచించి చిత్తశుద్ధితో, కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం అని నమ్ముతానని ఉద్ఘాటించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్‌లో మూడో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు సంభాషించారు. టైమ్ మీడియా ప్రతినిధి - మిగతా3లో



## గ్రీన్‌ల్యాండ్ మంచు కింద అమెరికా రహస్య స్థావరం

- నాసా రాడార్‌లో గుర్తింపు
- గ్రీన్‌ల్యాండ్ మంచు కింద బయటపడ్డ అమెరికా రహస్య సైనిక స్థావరం
- నాసా రాడార్ స్కానింగ్‌లో అనూహ్యంగా గుర్తింపు
- ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో 'ప్రాజెక్ట్ ఐస్‌వర్మ్' కింద నిర్మాణం
- 'మంచు కింద నగరం'గా పిలిచే ఈ బేస్‌లో అణు క్షిపణుల నిల్వకు ప్లాన్
- వాతావరణ మార్పులతో వ్యర్థాలు బయటపడతాయని శాస్త్రవేత్తల ఆందోళన


## రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు!
- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం
- కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం
- 2024 జూన్ 2తో ముగిసిన ఉమ్మడి రాజధాని గడువు



అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధమవుతోంది. కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. 10 ఏళ్లపాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు 2024 జూన్ 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, నిర్మాణాలపై కేంద్రానికి నోట్ అందజేసింది. ఏ తేదీ నుంచి రాజధానిగా ప్రకటించాలో కేంద్ర హోంశాఖ చెప్పాలంది. 2024 జూన్ 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సంబంధిత కేంద్ర శాఖల నుంచి హోంశాఖ అభిప్రాయాలు కోరడంతో పలు మంత్రిత్వ శాఖలు ఇప్పటికే తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయి. పట్టణాభివృద్ధి, న్యాయ శాఖలు ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు - మిగతా3లో



## తిరుమలలో రథ సప్తమిని విజయవంతం చేయండి

- 25న రథసప్తమి తిరుమల లో
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్
- రథ సప్తమి రోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బయట ప్రాంతాల్లో నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు

తిరుమల

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిశ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన స్ఫూర్తితో జనవరి 25వ తేదిన జరగనున్న రథ సప్తమిని కూడా అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో బుధవారం ఉదయం ఆయన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా మరియు టీటీడీ అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - మిగతా3లో

# తిరుమలలో రథ సప్తమిని విజయవంతం చేయండి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా మరియు పోలీసు, టీటీడీ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయడం వల్లే శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామన్నారు. తద్వారా భక్తులు సంతృప్తి పడేలా సౌకర్యవంతమైన దర్శనం, మెరుగైన సదుపాయాలు కల్పించామని తెలిపారు.

రథ సప్తమి రోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బయట ప్రాంతాల్లో నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతకు పెద్ద పీట వేయాలని, టీటీడీ భద్రత విభాగం, జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి క్రమశిక్షణతో భక్తులకు ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని కోరారు. రథ సప్తమి రోజున భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనంగా 5 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్ గా నిల్వ ఉంచుకోవాలన్నారు. పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు, టీటీడీ భద్రత సిబ్బంది సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు.

ముందస్తుగా స్వామివారి వాహనాలను తనిఖీ చేసి అవసరమైన ఫిట్ నెస్ సర్టిఫికెట్ ను తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వాటర్ పైపు లైన్లు, మరుగు దొడ్లు, బ్యారికేడ్లు, తదితర ఏర్పాట్లను ముందస్తుగా తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరిణి పరిశీలించి చక్రస్నానం సందర్భంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. చక్రస్నానం అనంతరం భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్యాలరీల్లోనూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

గ్యాలరీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని, గ్యాలరీలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని ఆరోగ్యం విభాగం అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో



భక్తులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనం ముందు వాహన ప్రాముఖ్యతను తెలియజేసేలా వ్యాఖ్యాతలను నియమించాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. సూర్యప్రభ వాహనం ముందు టీటీడీ బాల మందిరం విద్యార్థులతో ఆదిత్య హృదయం పఠనం చేయాలని కోరారు.

వాహన సేవల వివరాలుః- తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం.- ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం.- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం.మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం.సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం.- సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం.- రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం.

ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు- కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు.- ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు.- తిరుపతిలో జనవరి 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు.- -ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తిరుపతి కమిషనర్ శ్రీమతి మౌర్య, సీవీఎస్వోకే.వి. మురళీకృష్ణ, టీటీడీ, జిల్లా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రాజధానిగా అమరావతికి చట్టబద్ధత

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్‌లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు.

**స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు:**

రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి.

నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రాజధాని నిర్మాణం కోసం రూ.58వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు.

**అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే:**

పార్ట్-2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.

పార్ట్-2 కింద 5(2) : సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.

**రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారు:**

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.

పార్ట్ 2-5(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు. ఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

# ఏపీలో కొత్త పార్టీలు

**విజయవాడ :** ఏపీలో కొత్త పార్టీలు రానున్నాయా? ఆ స్పేస్ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఏపీలో ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. జాతీయ పార్టీల ప్రభావం అంతంత మాత్రమే. అధికార టిడిపి, జనసేనలు ప్రాంతీయ పార్టీలు. వాటితో అధికారం పంచుకున్న బిజెపి జాతీయ పార్టీ. మరో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ ఉంది. అది సైతం ప్రాంతీయ పార్టీ. ఇంకా చిన్నచితకా పార్టీలు ఉండనే ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రాంతీయ పార్టీల ఏర్పాటు అంశం అనేది హాట్ టాపిక్ అవుతోంది. ప్రధానంగా ఏబీ వెంకటేశ్వరరావు, విజయసాయిరెడ్డి, షర్మిలాలు కొత్త పార్టీలు పెడతారని ప్రచారం నడుస్తోంది. అయితే ఈ ముగ్గురు పార్టీలు పెడితే ఎవరికి నష్టం అంటే మాత్రం.. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి. అయితే ఆ ముగ్గురు టార్గెట్ సైతం జగన్మోహన్ రెడ్డి పార్టీ అని తెలుస్తోంది. వారి పార్టీల ఏర్పాటు వెనుక కూడా ఒక రకమైన వ్యూహం ఉన్నట్లు సమాచారం. అయితే వారి పార్టీ ప్రకటన నేరుగా లేదు కానీ ప్రచారం మాత్రం జరుగుతోంది.ఏబీ వెంకటేశ్వరరావుజగన్మోహన్ రెడ్డి సర్కార్ బాధిత అధికారి. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి సర్కార్లు ఆయన ఇంటలిజెన్స్ అధికారిగా పనిచేశారు. అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలు చాలామంది టీడీపీలో చేరారు. ఆ సమయంలో నిఘా అధిపతిగా ఉన్న ఆయన టిడిపికి అనుకూలంగా పనిచేశారన్న అనుమానం జగన్ లో ఉండేది. అందుకే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితుడిగా మారారు ఏబీ వెంకటేశ్వరరావు. ఈ రాష్ట్రానికి డిజిపి కావాల్సిన అధికారి లూప్ హోల్స్ లో ఉండిపోయారు. ప్రమోషన్ పొందిన నాడే పదవీ విరమణ చేశారు. అయితే ఇంతటి మూల్యాన్ని చెల్లించుకున్న తనకు తెలుగుదేశం అధికారంలోకి వస్తే మంచి గుర్తింపు ఉంటుందని భావించారు. అయితే తన ఆలోచనకు తగ్గట్టు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు, పదవి దక్కలేదు.



పైగా తాను ఆశించినట్టు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ట్రీట్మెంట్ ఇవ్వడం లేదన్న ఆవేదన ఉంది. మరోవైపు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సైతం తనకు ఇబ్బందులు ఉన్నాయి. అందుకే ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తానని ఇటీవల ప్రకటించారు.మరోవైపు విజయసాయిరెడ్డి కొత్త పార్టీ పెడతారన్న ప్రచారం నడుస్తోంది. ఏడాది కిందట ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యత్వంతో పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు.. అయితే ఆయన రూటు మార్చినట్టు కనిపిస్తు న్నారు. ఇటీవల నిత్యం జగన్ కోటరిని టార్గెట్ చేసుకుం టున్నారు. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించే వీలుగా ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. దీని వెనుక తెలుగుదేశం హస్తం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి రెడ్డి సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి దక్కకుండా విజయసాయిరెడ్డి తో పార్టీని ఏర్పాటు చేయిస్తున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతోంది.వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా టాక్ నడుస్తోంది. తెలంగాణలో తన తండ్రి పేరిట పార్టీ ఏర్పాటు చేసిన షర్మిల అక్కడ నడపలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు అందుకున్నారు. సోదరుడు జగన్తో వచ్చిన విభేదాలతో ఆయనను అధికారం నుంచి దూరం చేయాలని చూసారు. ఆ విషయంలో సక్సెస్ అయిన ఏపీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాలేదు. అందుకే కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలను తప్పిస్తుందన్న ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో ఆమె ప్రత్యేక రాయలసీమ సాధన కోసం ఒక పార్టీని ఏర్పాటు చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటీవల రాజకీయంగా యాక్టివిటీస్ తగ్గించారు షర్మిల. అందుకే ఈ ప్రచారం మరింతగా సాగుతోంది. అయితే వీరు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తారు అనేది ఒక్క ప్రచారం మాత్రమే. వారు పార్టీలు ఏర్పాటు చేస్తే మాత్రం అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే.

## ప్రజా భాగస్వామ్యంతోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

వైసీపీ విషం కక్కుతోందని మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపానని బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ప్రకటిస్తే, జగన్ గాని, ఆయన పార్టీ నాయకులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 19 నెలల కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనూ అమలు చేశామని, సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలకు పెన్షన్లు పెంచామన్నారు. విద్యార్థులందరూ చదువుకునేలా తల్లికి వందనం పథకం అమలు చేశామని, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, త్వరలో మరిన్ని క్యాంటీన్లు ప్రారంభించనున్నామని తెలిపారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో తొలగించి, రాజముద్రను ముద్రించి, రైతులకు తమ సొంత భూములపై సర్వహక్కులు కల్పించామన్నారు. విద్యుత్ ఛార్జీలను జగన్ పెంచితే, వాటిని తగ్గించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. గడచిన సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో మరికొన్ని అక్రమాలు వెలుగులోకి...**

జగన్ రెడ్డి తన ప్రచార యావ కోసం వేట కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తగలేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కుల ధ్రువీకరణ పత్రాలపైనా, సర్వే రాళ్లపైనా, విద్యార్థులకిచ్చిన స్కూల్ బ్యాగ్ లపైనా తన ఫొటో పెట్టుకున్న ఘనుడు జగన్ అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై వైసీపీ రంగులు వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా జగన్ ఫొటో చేయడంతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారన్నారు. తమ భూములపై తమకు హక్కు లేకుండా పోతోందేమోనని ఆవేదనకు గురయ్యారన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఎన్నో అక్రమాలు చోటుసుకున్నాయని, అవన్నీ ఒక్కొక్కటికీ బయటపడుతున్నాయని, త్వరలో మరికొందరు గజదొంగల వివరాలు బయటకు రానున్నాయని, వారందరి పైనా చట్టం తన పరిధిలో తాను పనిచేసుకుంటూ పోతుందని తెలిపారు.

ప్రజా భాగస్వామ్యంతోనే ఎన్టీఆర్ విగ్రహం

బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ అని మంత్రి సవిత కొనియాడారు. రాజకీయాల్లోకి ఆయన రాకతోనే అణగారిన వర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారని, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో గుర్తింపు సాధించారని తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అన్న ఎన్టీఆర్ విగ్రహం రాజధాని అమరావతి ప్రాంతం నీరుకొండలో ఏర్పాటు చేయడంపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు వినియోగిస్తున్నారంటూ వైసీపీ ప్రచారం చేయడం దారుణమన్నారు. అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రజా భాగస్వామ్యంతోనే ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రచార యావ కోసం వైసీపీ మాదిరిగా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే ప్రసక్తేలేదన్నారు. అన్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడమంటే, అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు.

## గూగుల్ రాక ఏపీ అభివృద్ధిలో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

టిమ్ హోవాట్, బ్లూమ్బెర్గ్ ప్రతినిధి జీనెత్ రోడ్రిగ్స్, బిజినెస్ టుడే ప్రతినిధి ఆలోక్ నాయర్, ఎన్డీటీవీ నుంచి ఆయుష్ ఐలావాదిలతో ఇష్టాగోష్టిలో సీఎం పాల్గొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు. తమది పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని, ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ద్వారా ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నామని వివరించారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులివ్వడంతోపాటు, ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు అని గుర్తు చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించామని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నమన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తికి అడుగులు వేసి, పరిశ్రమ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయని చంద్రబాబు వివరించారు. 30 ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయన్న చంద్రబాబు, ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నామన్నారు. ఆ సంస్కరణలే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయని వెల్లడించారు. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతి నిర్మిస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ గురించి చర్చ : ఏపీలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచన అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుంటోందన్నారు. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి లేదని వ్యాఖ్యానించారు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారతదేశ అదనపు బలమని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు సైబర్ సెక్యూరిటీ నగరంగా రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఇజ్రాయెల్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. ఇజ్రాయెల్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ పిషర్‌తో సీఎం సమావేశమయ్యారు. విశాఖ- చెన్నై కారిడార్లో యూఏవీ డ్రోన్ల తయారీ, తీరప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ, వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారాన్ని అందించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ

**కడప:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు.

## నూతన సిఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు



**శిరివెళ్ళ జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆలమూరు గౌస్, పెసరాయి చాంద్ బాషా అధ్వర్యంలో సిరివెళ్ల పోలీస్ స్టేషన్ నందు కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు, పూలమాలతో సిరివెళ్ల మండల జనసేన పార్టీ నాయకులు సన్మానం చేయడం జరిగింది.జనసేన పార్టీ క్రియా వాలంటీర్ తేజో నాథ్ (తేజ), షేక్ జబీవుల్లా, జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ సభ్యులు పోల నాగరాజు శెట్టి , మౌల హమీద్ సా,పెసరాయి చాంద్ బాషా, ఆలమూరు గౌస్, కోటపాడు గ్రామం జనసేన పార్టీ నాయకులు జిల్లెల జయసింహ రెడ్డి తదితర జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి వారి జయంతి కార్యక్రమాలు





**ఆళ్లగడ్డ జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** మాఘమాసము ఉత్తరాయణం పుణ్యకాలం బుధవారం తదియ మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 8 గంటల కు మార్కండేయ స్వామి పటా నికి పూలమాల సమర్పించి బ్రాహ్మణ వేదమంత్రచారణతో పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అక్కడికి విచ్చేసిన పద్మశాలియ కుల బంధువులకు, మరియు భక్తాదులకు తీర్థ ప్రసాదములు మరియు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు మరియు భక్తాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది.

## డయాలసిస్ కేంద్రంలో అదనపు మెషినరీని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. దాసరి సుధ



**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గల డయాలసిస్ కేంద్రం నందు భారత్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో అదనపు బెడ్స్ అదనపు మెషినరీని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి సుధా మాట్లాడుతూ గతంలో బద్వేల్ ప్రాంత వాసులు డయాలసిస్ కోసం కడప మరియు ఇతర దూర ప్రదేశాలకు వెళ్లాల్సిన సందర్భంలో మా భర్త ఎమ్మెల్యేగా ఉన్న సందర్భం లో ఈ సమస్యను గుర్తించి వెంటనే భారత్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ వారి కంపెనీ సౌజన్యంతో సుమారు 2 కోట్ల రూపాయల నిధులతో ఈ డయాలసిస్ కేంద్రాన్ని నిర్మించారు. మళ్ళీ ఈ రోజు దానికి అదనంగా మరికొన్ని బెడ్స్ తో పాటు అదనపు మెషినరీని కూడా కంపెనీ వారు అందించడం చాలా శుభ పరిణామం అన్నారు.కావున బద్వేల్ నియోజక వర్గ ప్రజలు ఈ డయాలసిస్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ సాయి, గోపాల్ స్వామి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలి రెడ్డి, రాష్ట్ర బూత్ కన్వీనర్ల విభాగం కార్యదర్శి యద్దా రెడ్డి, సగర విభాగం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు శ్రీను, మాజీ డైరెక్టర్ అల్లా బకాశ్, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బ్రహ్మ నంద రెడ్డి, నాగేశ్వర్ రావు, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి చెన్న కృష్ణ రెడ్డి, నియోజక వర్గం యస్.సి సెల్ అధ్యకులు పుల్లయ్య, కౌన్సిలర్స్ మౌలాలి, సింగసాని రాజేశ్ సుబ్బ రాజు, రఘు రామ్ రెడ్డి, రఘు ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## తైక్వాండో బెల్ట్ గ్రేడ్ టెస్ట్‌లో మెరిసిన విద్యార్థులు.



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల లో ఘనంగా తైక్వాండో క్రీడాకారులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో తైక్వాండో క్రీడాకారుల కోలాహలం నెలకొంది. పోరుమామిళ్ల తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ 28న నిర్వహించిన బెల్ట్ గ్రేడ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈరోజు ఘనంగా బెల్టులు మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పోరుమామిళ్ల మరియు కాశినాయన మండలాల విద్యాశాఖ అధికారులు (వీజూం) వెంకటయ్య గారు మరియు షఫీ గారు విద్యార్థుల ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు."ప్రస్తుత కాలంలో చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం ఎంతో అవసరం. తైక్వాండో వంటి క్రీడలు పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి. మండల స్థాయి నుంచి విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగాలి." ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు, శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఉత్తీర్ణత సాధించిన క్రీడాకారులు తమ కొత్త బెల్టులను ధరించి సంతోషం వ్యక్తం చేశారు.

# అత్యంత వైభవంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ పునర్నిర్మాణ భూమి పూజ

**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు గల పాత అంబేద్కర్ విగ్రహం స్థానంలోనే కొత్త విగ్రహం నిర్మాణానికి సంబంధించి బద్వేలు నియోజకవర్గంలోని ప్రజా సంఘాలు మరియు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కలిసి డాక్టర్ బి.ఆర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే నూతన అంబేద్కర్ విగ్రహం పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ బద్వేలు తహసిల్దారు ఉదయభాస్కర్ రాజు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బద్వేలు అర్బన్ రూరల్ సిఐలు కృష్ణయ్య లింగప్ప ఏపీఎసచవతీతీచర్టీసీ డిఎం నిరంజన్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పునర్ నిర్మించడం బద్వేల్ నియోజకవర్గ ప్రాంత ప్రజానికం చైతన్యానికి ప్రతీకని వారన్నారు అందునా బద్వేలు నియోజకవర్గంలోని ప్రజా సంఘాలు మరియు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఐకమత్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఇలానే ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసి అత్యంత వైభవంగా ఆవిష్కరణకు ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అంటే రాజ్యాంగంతో సమానమని అటువంటి కార్యక్రమంలో అందరి భాగస్వామ్యం ఉండడం ప్రజాస్వామ్యానికి ప్రతీక అని వారన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నిర్మాణ కమిటీ కన్వీనర్ నాగదాసరి చెన్నరాయుడు జాలా గురవయ్యలు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని ప్రపంచ మేధావి విగ్రహాన్ని మన బద్వేలు పట్టణంలో తిరిగి పునర్మించుకోవడం చాలా స్వాగతించదగ్గ విషయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం మెచ్చిన జ్ఞానశీలు డని ఆయన రాజకీయ ఆర్థిక సాంస్కృతిక సామాజిక రంగాలలో ఎనలేని కృషి చేశాడని భారతదేశానికి ఒక దిశా నిర్దేశం గావించారని అటువంటి మహోన్నతుని విగ్రహపునర్నిర్మాణ కార్యక్రమంలో అందరి భాగస్వామ్యం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారన్నారు.



ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదన విజయకుమార్ సిపిఐ ఏరియా కార్యదర్శి బద్వేలు సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డమాను వీరశేఖర్ పిడుగు మస్తాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల ఓబయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగదాసరి ఇమ్మానుయేలు పడేగే వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ్ నాగరాజు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇరుపోతు శ్రీనివాస వర్మ వీఆరచవతీతీచ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులునల్లి పోగు నాగేష్ జాతీయ బీసీ సంఘం నాయకులు గురుమూర్తి ఎంఈఎఫ్ నాయకులు ఓబయ్య ఫిజికల్ డైరెక్టర్ బాలయ్య ఆర్య వైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాజీ అధ్యక్షులు కే వి సుబ్బారావు పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు ముండ్ల పాటిపిచ్చయ్య సీనియర్ దళిత నాయకులు ముత్యాల పార్థసారధి హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు ముత్యాల ప్రసాద్ ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు దేవానందం చిన్న బాబు దళిత చైతన్య ఫోరం నాయకులు సొద్దల పెంచలయ్య అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు తంబకూరి శ్రీనివాసులు సీనియర్ దళిత నాయకులు ఓయస్వి ప్రసాద్ కెవిపిఎస్ నాయకులు బండి జకరయ్య డిబిఎఫ్ చిన్నయ్య అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ కో కన్వీనర్ కమిటీ మెంబర్లు పునగాని చంద్రశేఖర్ హాసన్ జయరాం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చాట్ల ఎల్లయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బి మునయ్య డివైఎఫ జిల్లా అధ్యక్షుడు చిన్ని మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు వంకెల సుబ్బరాయుడు కూకట్లపల్లి మురళి కసిరెడ్డి తిరుపాలు విశ్రాంత సోషల్ వెల్ఫేర్ అధికారి చాట్ల ఆనంద్ రావు ఎస్సీ ఎస్టీమానిట రింగ్ కమిటీ సభ్యులు నారాయణ సీనియర్ పాత్రికేయులు అట్లూరు మండల దళిత నాయకులు తుమ్మలూరు మునెయ్య మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు నాగేంద్ర సిఐటియు నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఎంఆర్పి ధర కంటే అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

**- మైదుకూరు ఏడిఏ కృష్ణమూర్తి**



**దువ్వూరు, జనవరి 21 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామ రైతు సేవా కేంద్రంలో సోమవారం యూరియా అధిక ధరకు విక్రయిస్తున్నారని సామాజిక మధ్యమాలల్లో రావడంతో వెంటనే స్పందించి బుధవారం ఏడీఏ కృష్ణమూర్తి చిన్న సింగన పల్లె రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి విచారించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా ఎంఆర్పి ధరకే అనగా 266.50 రూపాయలకే అమ్మాలని ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,కానీ రైతు సేవా కేంద్ర సిబ్బంది 280 రూపాయలు అమ్మినట్లు తెలిసిందని, సిబ్బందిని వివరణ కోరగా కొన్ని బస్తాలు డ్యామేజ్ వలన అమ్ముడు పోకపోవడం వలన ఇలా చేసానని ఇంకెప్పుడూ ఇలా చేయనని తెలిపాడు అని తెలియజేసారు.ఇంకొకసారి ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సదరు సిబ్బందిని హెచ్చరించారు.మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాలలో 266.50 రూపాయలు మాత్రమే అమ్మాలని అంతకన్నా ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అలాగే రైతు సేవా కేంద్రానికి యూరియా కూడా తక్కువ తెప్పించారని ఆరోపణలు వచ్చాయని, రెండు రోజులలో యూరియా తెప్పిస్తామని ప్రతి రైతుకు యూరియా అందేలా చూస్తామని తెలియజేశారు. అలాగే రైతుల కూడా యూరియాను మోతాదుకు మించి వాడ రాదని అలా వాడడం వలన మంచి కంటే చెడు ఎక్కువ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ,ఇతర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## గడ్డి వాములు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు



**గుత్తి జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ ...** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని బీసీ కాలనీలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఐదుగురు రైతులకు చెందిన ఎనిమిది వాములు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో వరిగడ్డి, సొప్ప, శనగపొట్టు వాములు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీనివల్ల రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. సంఘటనా స్థలాన్ని సీఐ రామారావు, పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎలుకల నివారణ గురించి రైతులకు అవగాహన కార్యక్రమం






**చాగలమర్రి జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్:** చాగలమర్రి మండలంలోని డి. వని పెంట గ్రామంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ మాట్లాడుతూ ఆహార ధాన్యాల ఉత్పత్తి నిల్వలలో రైతులకు ఎలుకల వలన చాలా నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా వరి నాటిన పొలాలలో దుబ్బలను కత్తిరించి నష్టం కలిగిస్తాయి. దీని నివారణ కోసం ప్రభుత్వం సామూహికంగా రైతులందరి భాగస్వామ్యంతో ఎలుకలు నివారించుకోవడానికి బ్రోమోడయోలిన్ 0.005 శాతం మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఒక హెక్టారుకు 10గ్రా బ్రోమోడయోలిన్ 0.005 మందును వాడాలి.100 గ్రా విషపు ఎర తయారీకి 2 గ్రా బ్రోమోడయోలిన్ 0.005, 96 గ్రా. నూకలు, 2 గ్రా. నూనె కలిపి సజీవ బొరియకు 10 గ్రా. చొప్పున పొట్లాలు పెట్టాలి. మందు తిన్న ఎలుకలు 5-6 రోజులలో చనిపోతాయి. ఎలుకలను సమర్థవంతంగా అరికట్టుటకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున రైతులందరూ సామూహికంగా పాల్గొని ఎలుకలు చేసే నష్టాన్ని అరికడదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# జామాయిల్ లోడు లారీలో మంటలు

**అప్రమత్తమైన డ్రైవర్,క్లీనర్**

**భద్రాచలం వెళ్తుండగా అగ్నిప్రమాదం..బండిరేవు వద్ద కలకలం**

**సమయస్ఫూర్తి చాటిన ఎస్సై అప్పలరాజు,పోలీస్ సిబ్బంది**

**సహాయక చర్యలతో అదుపులోకి మంటలు!**

**ఎటపాక,జనవరి 21,ప్రజాజ్యోతి:**ఎటపాక మండల బండిరేవు వద్ద బుధవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది .జామాయిల్ కర్రల లోడుతో వెళ్తున్న ఓ లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికంగా కలకలం రేగింది. సకాలంలో డ్రైవర్, హెల్పర్ అప్రమత్తమవ్వడంతో పెను ముప్పు తప్పి అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఘటన వివరాల్లోకి వెళ్తే..ఒడిశా రాష్ట్రం నబరంగాపూర్ నుండి తెలంగాణలోని భద్రాచలం ఐటీసీ పేపర్ మిల్లుకు జామాయిల్ కర్రల లోడుతో



ాణ 24 ఐ 6679 నంబర్ గల లారీ బయలుదేరింది.బుధవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో బండిరేవు గ్రామ శివారుకు చేరుకోగానే,లారీ ఇంజిన్?లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించింది. క్షణాల్లోనే డ్రైవర్ క్యాబిన్ నుంచి దట్టమైన పొగలు,మంటలు వ్యాపించాయి.మంటలను గమనించిన డ్రైవర్,హెల్పర్ వెంటనే వాహనాన్ని నిలిపివేసి కిందకు దూకేశారు.సమాచారం అందుకున్న వెంటనే ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.సమీపంలోని ఎస్.ఆర్.సి రోడ్డు కాంట్రాక్టర్?కు చెందిన వాటర్ ట్యాంకర్ సహాయంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు.అనంతరం కూనవరం నుండి వచ్చిన అగ్నిమాపక యంత్రం సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్ దెబ్బతిన్నప్పటికీ,ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దోబి ఘాట్ స్థలంలో ఇతర నిర్మాణాలు చేపడితే 150 కుటుంబాలు వీధిపాలె.



**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్)...** బద్వేల్ పట్టణం లోని మడకలవారిపల్లి గ్రామ పొలంలో శివాలయం సమీపాన 23 సంవత్సరాల క్రితం 15 రజక కుటుంబాల వారికి అప్పటి బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 16 లక్షల వ్యయంతో బోరు మోటారు చిన్నపాటి రూము తొట్లు ఏర్పాటు చేయగా నాటి నుంచి ఈ రజకులు అక్కడే తమ కులవృత్తి చేసుకునే వారిని నేడు ఆ స్థలం పైన కన్నేసిన కొంతమంది రాజకీయ నాయకులు అధికారులు వాటర్ ప్లాంట్ పేరుతో భూమిని గుంజుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే వారి ఆలోచన విరమించుకోకపోతే ఆందోళన బాట పడతామని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు హెచ్చరించారు. బుధవారం దోబీగాట్ స్థలాన్ని రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య చేతి వృత్తుదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరశేఖర్ సిపిఐ ఏరియా కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు కోడూరు కేశవ సుంకర శివప్రసాద్ పర్యటించి రజకుల సమస్యలు తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా రజక వృత్తినే నమ్ముకున్న వారి స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టడంతో అక్కడ బట్టలు ఆరవేయుటకు స్థలం సరిపోదని ఇప్పటికే ఆ స్థలంలో రజకులు బట్టలు ఉతుకోకూడదని ఉద్దేశంతో కరెంటు కట్ చేశారని ఇరువైపులా కొంతమంది ఆక్రమణదారులు ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న పట్టించుకోవడంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయానా దోబీగాట్ల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే కిందిస్థాయి అధికారులు మరి ముఖ్యంగా గోపవరం తాసిల్దార్ రజక కుటుంబాలపై కక్షగట్టి ఇది అరువైన ప్లేస్ అని మున్సిపల్ అధికారులకు చెప్పడం సరికాదని నిజంగా వాటర్ ప్లాంట్ కట్టి బద్వేల్ అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదని అయితే ఆ పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద కూడా ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించిందని మరి అక్కడ ఎందుకు ఈ స్వచ్ఛ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయకూడదని వారు ప్రశ్నించారు ఎంతోమంది మలినాల బట్టలతో జీవిస్తూ ఉంటే వారికి సేవ చేస్తూ దశాబ్దాల తరబడి ప్రజల బాగోగులు చూస్తున్న రజక కుటుంబాల వారికి అన్యాయం చేయడం సరికాదని తక్షణమే ఆ దోబీ ఘాట్ నందు విద్యుత్తు పునర్నిర్మానం చేసి చుట్టూ బౌండరీ వేయాలని వారు కోరారు ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని చేపడితే ఆందోళన బాట పట్టి రజకులకు అండగా అన్ని వృత్తి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు మాడపూర్ వెంకటసుబ్బయ్య కొట్టాలపల్లి సుబ్బరాయుడు పేట వెంకటరమణ శ్రీరాములు బాలకృష్ణ లేపాక శ్రీను పుల్లమ్మ లచ్చమ్మ గురుదేవి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# కడప నగరపాలక సంస్థ కమిషనర్ నార్త్ జోన్‌లో ఆకస్మిక తనిఖీ



**కడప ప్రజాజ్యోతి న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి బుధవారం ఉదయం నార్త్ జోన్ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించారు. సెవెన్ రోడ్స్ సర్కిల్?లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి, ప్రధాన రహదారుల వెంట ఉన్న చెత్త నిల్వ కేంద్రాలను తనిఖీ చేశారు.అనంతరం అల్మాస్?పేట వార్డులోని అన్ని వీధుల్లో పర్యటించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సమయంలో పలు చోట్ల కనిపించిన లోపాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.వీధుల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని సానిటేషన్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శుభ్రత కార్యక్రమాలను మరింత పటిష్టంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# నేడు కూనవరం మండలంలో ఎమ్మెల్యే శిరీషదేవి పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### సచివాలయాలు,ఆర్బీకేలు,ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం



**కూనవరం,జనవరి 21 (ప్రజాజ్యోతి):**కూనవరం మండల పరిధిలో అభివృద్ధి పనులు మరింత వేగం పుంజుకుం టున్నాయి. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధమైంది.ఈ నేపథ్యంలో జనవరి 22 (గురువారం) ఉదయం 9 గంటలకు రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి కూనవరం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) తెలిపిన వివరాల ప్రకారం, ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా పలు కీలక అభివృద్ధి భవనాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు.పాలనా వికేంద్రీకరణలో భాగంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలు, అన్నదాతలకు సాగు సలహాలు, ఎరువులు, విత్తనాలు అందించే రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు), అలాగే గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించే ఆరోగ్య కేంద్రాల భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధానంగా కూటూరు, పెద్దర్కురు, చిన్నార్కురు, కొండ్రాజుపేట మరియు కూనవరం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందుతాయని, నూతన భవనాల అందుబాటుతో ఈ సేవలు మరింత బలోపేతం అవుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు.

# పీఆర్ పల్లె ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి.

### పదో తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యం : ఎంపిడిఓ






**ప్యాపిలి జనవరి 21 ప్రజాజ్యోతి:** మండలంలోని పీఆర్ పల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మండల అభివృద్ధి అధికారి గారు సందర్శించి, పదో తరగతి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తగిన సూచనలు, సలహాలు అందించారు.

మార్చి 16 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ను ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో పాటిస్తూ, చదువుపై పూర్తి దృష్టి సారించి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఎంపిడిఓ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రసంగించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీర్ ఈ ఉన్నత పాఠశాలకు నోడల్ ఆఫీసర్గా పనిచేస్తూ, పదో తరగతి విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న “ముస్తాబు” కార్యక్రమంలో భాగంగా అందజేస్తున్న ముస్తాబు కిట్లను ఎంపిడిఓ,పంచాయతీరాజ్ ఇంజనీర్ ఈ పాఠశాలకుఅందించారు .మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకుఈ కిట్లు పంపిణీ చేశారు. అదేవిధముగా ఈ ముస్తాబు కిట్లు గౌరవ జిల్లా కలెక్టర్ గారు కూడా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు పంపిణీ చేశారు.అందుకు కూడా విద్యార్థులందరూ కూడా జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందడుగు పడిందని అధికారులు తెలిపారు.వీజూ లు వెంకటేశ్వర నాయక్, మహేశ్వర్ రెడ్డి,మండల ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి,హెడ్మాస్టర్ అన్నపూర్ణ దేవి ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ముత్తయ్య, గురు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు భారీ అవినీతికి పాల్పడ్డారు...

### ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సంచలన వ్యాఖ్యలు...



**అమలాపురం ప్రజాజ్యోతి ...** డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: సంక్రాంతి సంబరాల ముసుగులో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమలాపురంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలను ఒక్కొక్కటిగా బయట పెడతాను అన్నారు. సంక్రాంతి సంబరాల పేరిట ?నిధుల దుర్వినియోగం పై శ్వేతపత్రంవిడుదల చేయాలని బొమ్మి ఇజ్రాయల్ డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా సంక్రాంతి సంబరాల పేరుతో వసూలు చేసిన నిధులపై ఎమ్మెల్యే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రైతులు, అధికారులు, కాంట్రాక్టర్లు, షాపింగ్ మాల్స్ నుండి బలవంతంగా వసూళ్లు చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ప్రతి రైతు నుంచి ఎకరాకు రూ. 5 లక్షలు, చిరు వ్యాపారుల నుంచి రూ. 10 వేల చొప్పున వసూలు చేయడం దారుణమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కోడిపందాలు, గుండాట బరుల నిర్వహణలో పోలీసులు బ్రోకర్లుగా మారిపోయారని, లక్షలాది రూపాయలు వసూలు చేసి ఎమ్మెల్యేకు అందజేస్తున్నారని మండిపడ్డారు. అమలాపురం ఆర్డీవో భర్త కాంట్రాక్టర్?గా మారి పనులు చేస్తుండటం వ్యవస్థ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అలాగే, గత 18 ఏళ్లుగా ఇక్కడే తిష్టవేసిన ఇద్దరు పంచాయతీరాజ్ డీఈల అవినీతి బాగోతాన్ని మరో రెండు రోజుల్లో ఆధారాలతో సహా బయటపెడతానని హెచ్చరించారు.?ఎమ్మెల్యే ఆనందరావు ప్రజల కోసం కాకుండా స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, కోనసీమలో పంచాయతీ రాజ్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తీవ్రంగా దుయ్యబట్టారు.

# లోకేష్ జన్మదిన వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

### - పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని తెలుగు తమ్ముళ్ళ పిలుపు



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** 23వ తేదీ న జరుగు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల నిర్వహణకు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న స్థలంలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. మైదానం శుభ్రం చేసి భారీ టెంట్లు వేస్తున్నారు. పట్టణం పసుపు రంగు పులుముకునేందుకు సిద్ధమవుతోంది. టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్ ఫోర్ట్ డైరెక్టర్ రంతు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల సింగిల్ విండో ఛైర్మెన్ కల్లూరు కృష్ణారెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, ఇమామ్ హుస్సేన్, రామ సుబ్బారావు, ఎంపిటిసి కలవకూరి రమణ, మురుకూటి విజయకుమార్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ వేడుకలకు నియోజవర్గంలోని పలు ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, వచ్చిన అందరికీ మాంసాహార వంటకాలు వండి వడ్డించే ఏరాట్లు చేస్తున్నామని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. మాజీ ఎంఎలచవతీతీచ విజయమ్మ, బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుకల సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. నియోజక వర్గంలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లు కోరారు.

# డివైఎఫ్ఐ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిఐ హేమ సుందర్ రావు ఎస్.ఐ కొండారెడ్డి



**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్) ..** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ పోరుమామిళ్ల సిఐ కె.హేమ సుందర్ రావు ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి గార్లు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ వారు ప్రతి సంవత్సరం దేశ నాయకుల ఫోటోలతో కూడిన కేలండర్ ముద్రించినందుకు వారికి ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రతి కుటుంబంలో సంతోషాలతో విరజల్లాలని కోరుకుంటున్నామని, యువతను చైతన్యపరిచే విధంగా డివైఎఫ్ఐ క్యాలెండర్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని వారు తెలిపారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ జిల్లాలో యువజన సమస్యలు పరిష్కారం కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం ముందుండి పోరాడుతుందని, యువతను ఆలోచింపచేసే విధంగా ప్రతి ఏడాది డివైఎఫ్ఐ స్వాతంత్ర్య సమరయోధుల గొప్పవాళ్ళ చిత్రాలతో ముద్రించడం జరుగుతుందని, రాబోవు నూతన సంవత్సరంలో ఉద్యోగ -ఉపాధి కల్పన సాధన లక్ష్యంగా జాబ్ క్యాలెండర్ కోసం డివైఎఫ్ఐ పోరాటాలు సాగిస్తామని వారు తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు ఎస్. ప్రవీణ్ పోరుమామిళ్ల మండల కన్వీనర్ ఎం.సుందరయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



### - పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి

**దువ్వూరు, జనవరి 21 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలంలోని మూడిండ్ల పల్లె గ్రామ పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలను గ్రామ సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరం లో కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో లో 5 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 31దూడలకు న ట్టల నివారణమందులు, 75సాదారణ చికిత్స,307గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో విఎలచవతీతీచ భగీరది, విఎ లక్ష్మి కాంత్, ఏహెచ్ లు ఆరిఫ్,మహిత, సుప్రజ, జీవ మిత్ర హరి మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త వారాది రాముడు అంత్యక్రియలకు 5000 ఆర్థిక సహాయం అందించిన మిద్దె సోదరులు



**తుగ్గలి జనవరి 21 (ప్రజా జ్యోతి)...** తుగ్గలి మండలం పరిధిలోనే జొన్నగిరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మాల వారాది రాముడు (56) బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక టిడిపి నాయకులు మిద్దె రవికుమార్, యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్, సంఘాల బాలన్న లు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు రాముడు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. అలాగే మిద్దె సోదరులు 5000 రూపాయలు మృతిని బంధువులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారాధి రాముడు మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ



**గోపవరం జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్)** ...జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బద్వేల్ ప్రాంగణాన్ని డ్రగ్ ఫ్రీ జోన్గా ప్రకటిస్తూ, విద్యార్థుల్లో మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్ వ్యతిరేక ర్యాలీను నిర్వహించి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సందేశం ఇచ్చారు. ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేస్తూ సమాజంలో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి, స్టాఫ్ సెక్రటరీ శ్రీమతి జి. భారతి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, మత్తుపదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర అలవాట్లని, ప్రతి విద్యార్థి వీటికి దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని డ్రగ్ ఫ్రీ జోన్గా ప్రకటించడం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెరుగుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో మంచి స్పందనను పొందింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2వ తేది నుంచి రెండోవ విడత పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**– తహసీల్దార్ సంజీవ రెడ్డి**





**దువ్వూరు,జనవరి 21(ప్రజాజ్యోతి) :** దువ్వూరు మండల పరిధిలోని కానగూడూరు,కృష్ణంపల్లె గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలు పంపిణీ కోసం బుధవారం తహసీల్దార్ సంజీవ రెడ్డి రైతులతో ఈ కేవైసీ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఫిబ్రవరి 2వ తేది నుంచి 9వ తేదీ వరకు రెండోవ విడత పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రి సర్వే ఉప తహసీల్దార్ కరీముల్లా, ఆరచవతీతీచ జాన్సన్ మరియు విఆర్వో లు శోభ, మాబు హుస్సేన్, జోహారుద్దీన్, ఫజల్ అలీ,మునిస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య తిరేనా...?



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలో బేతంచెర్ల రోడ్డుపై రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్?లో ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతున్నాయి. చిన్నచిన్న అంతరాలతోనే ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.ప్రధాన రహదారిగా ఉండటంతో పాటు, దుకాణాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు వెళ్లే మార్గం కావడంతో బేతంచెర్ల రోడ్డుపై నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, ఇష్టానుసారంగా వాహనాలను నిలిపివేయడం, సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల సమస్య మరింత పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు.ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, మైనర్ పిల్లలు పెద్ద సంఖ్యలో స్కూటర్లు, ద్విచక్ర వాహనాలతో రోడ్డుపై తిరుగుతుండటం. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న వేళ వీరి నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు చిన్న ప్రమాదాలు చోటు చేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఈ పరిస్థితిపై ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అక్రమ పార్కింగ్?పై కఠిన చర్యలు, ట్రాఫిక్ సిబ్బంది నియామకం, మైనర్ డ్రైవింగ్?పై నియంత్రణ వంటి చర్యలు తీసుకుంటే సమస్య కొంతైనా తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బేతంచెర్ల రోడ్డుపై ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డోన్ పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బుట్టాయగూడెం అడవుల్లో పులి సంచారం ఖరారు

## - పాదముద్రలను నిర్ధారించిన అధికారులు.





**జనవరి.. 21..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) ..**ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మన్యం ప్రాంతంలో మృగరాజు గర్జన కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా స్థానికులను కంట మీద కునుకు లేకుండా చేస్తున్న ఊహాగానాలకు అటవీ శాఖ తెరదించింది. బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం మరియు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుబ్బలమంగమ్మ తల్లి ఆలయ అటవీ మార్గంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అధికారులు అధికారికంగా నిర్ధారించారు. స్థానికులు అడవిలో భారీ పాదముద్రలను గుర్తించి భయభ్రాంతులకు గురవడంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాదముద్రల కొలతలను సేకరించారు. అవి పరిమాణంలో పెద్దవిగా, స్పష్టంగా ఉండటంతో అది పూర్తి స్థాయి ఎదిగిన పెద్దపులిగా అధికారులు నిర్ధారించారు. పులి అడుగుజాడలు ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలోనే ఉండటం ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**యాత్రికులకు హై అలర్ట్:** గుబ్బలమంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లే భక్తులారా.. గమనించండి! అటవీ మార్గంలో ఏ క్షణమైనా పులి ఎదురుపడే ప్రమాదం ఉంది. దర్శనానికి వెళ్లేవారు సొంత రిస్కుతో కాకుండా, అధికారుల సూచనలు పాటించాలి. సూర్యాస్తమయం తర్వాత అటవీ సరిహద్దు గ్రామాల్లో ప్రజలు ఎవరూ బయట తిరగవద్దని, ఇళ్ల తలుపులు వేసుకుని ఉండాలని అధికారులు ఆదేశించారు?పశువుల కాపరులకు హెచ్చరిక పులి తన ఆహారం కోసం పశువుల మందలపై దాడి చేసే అవకాశం మెండుగా ఉంది. కాబట్టి పశువులను అడవిలోకి తోలడం ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే. పులి ఎటువైపు వెళ్తుందో నిశితంగా గమనిస్తున్నారు. కూంబింగ్ ఆపరేషన్ ప్రత్యేక శిక్షణ పొందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ప్రొటె క్షన్ వాచర్లు ఆయుధాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు.

**ప్రజలు పాటించాల్సిన అత్యవసర రక్షణ చర్యలు:** అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే 10-15 మంది సమూహంగా, కర్రలు, టార్చ్ లైట్లతో వెళ్లాలి. పులికి మనుషుల వాసన లేదా శబ్దం తెలిస్తే సాధారణంగా దూరంగా వెళ్తుంది. కాబట్టి వెళ్లేటప్పుడు డప్పులు కొట్టడం లేదా సెల్ ఫోన్లలో పెద్దగా పాటలు పెట్టడం చేయండి. పశువుల పాకల చుట్టూ ఎత్తైన ముళ్ల కంచెలను ఏర్పాటు చేసుకోండి. రాత్రి వేళల్లో పాకల వద్ద మంటలు వేయడం వల్ల క్రూర మృగాలు దగ్గరకు రావు.

**వదంతులు నమ్మవద్దు:** సోషల్ మీడియాలో వచ్చే పాత వీడియోలను చూసి భయపడవద్దు కేవలం అటవీ శాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మండి?పులి కనిపిస్తే సెల్ ఫోన్లతో ఫోటోలు తీయడానికి లేదా దానిని వెంబడించడానికి ప్రయత్నించడం ఆత్మహత్యా సదృశ్యం. మీ ప్రాణాలను పణంగా పెట్టకండి. పులి జాడ తెలిస్తే వెంటనే అటవీ శాఖ కు సమాచారం ఇవ్వండి.

# బ్రతుకు భారంగా ఉంది!





### ఉపాధి ఉన్నచోట పునరావాసం ఇవ్వండి!..

### మీరిచ్చే పునరావాసం మాకోద్దు!..

### మండల నిర్వాసితుల ఆవేదన..

### అధికారులతీరుపై తీవ్ర అసంతృప్తి..

**వి.ఆర్.పురం,జనవరి21(ప్రజాజ్యోతి)**బ్రతుకు భారంగా ఉంది, ఉపాధి అవకాశాలు ఉన్న చోట పునరావాసం ఇవ్వండి,మాఇష్టం లేకుండా,ఉపాధి లేని గంగవరం ప్రాంతానికి బలవంతంగా తరలించేందుకు అధికారులు వత్తిడి చేస్తున్నారు. అంగీకరించకపోతే మాగ్రామాన్ని పెండిం గ్ లిస్టులో పెడతామని అంటూన్నారని మండలానికి చెందిన ధర్మాతాళ నిర్వాసిత గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైనతమకు, అప్పట్లోప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్,ఉన్న సమయంలోనే యటపాక మండలంలోనే పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారని,ఆహామీ మేరకే ప్రతి గ్రామసభలో ఇదేతీర్మానంచేసి అధికారులకు సమర్పించామని గ్రామస్తులు గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఆహామీలన్నింటినీ పక్కనపెట్టి,తమను గంగవరం ప్రాంతానికి వెళ్లాలంటూ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. అక్కడ మాజీవనాధారంలేదు ,వ్యవసాయంలేదు,ఉపాధి అవకాశాలు లేవు,మాపిల్లల చదువుకు కూడా సరైన సదుపాయాలు లేవు,ఇలాంటి చోటికి మమ్మల్ని పంపడం న్యాయమాఅని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మీడియా సాక్షిగా వీడియో రికార్డింగ్ లో తమగోడును వెల్లడించారు. అవకాశంఇచ్చిన చోటకు వెళ్లకపోతే మీగ్రామం పెండింగ్ లో పడుతుందని తర్వాత ఇబ్బందులు పడతారనిచెపుతున్నారు. మాగ్రామాన్ని పెండింగ్ లిస్టుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆర్, అండ్,ఆర్. పి.డి.ఫ్.లుకూడ మా చిన్న గ్రామంలో ఆగిపోయని వారి కి తొందరగా క్లియరెన్స్ ఇప్పించండని వారు కోరారు. ఈ సంఘటనను ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయంకోసం ప్రయత్నిస్తామని,అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయపోరాటానికి దిగుతామని గ్రామస్తులు ముక్తకంఠంతో ప్రకటించారు. మాకు ఇష్టంలేనిచోట బలవంతపు పునరావాసం మాకు ఆమోదయోగ్యం కాదని,మా హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం,అంటూనిర్వాసితులు స్పష్టంచేశారు.

## కడప జిల్లా కవులకు జాతీయ అవార్డుల ప్రధానం

### పోరుమామిళ్ల కి చెందిన ప్రముఖ కవి రచయిత బొల్లు రామమోహన్ గారికి అవార్డ్ ప్రధానం



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 21 (ప్రజా జ్యోతి) :** విజయవాడలోని ఫిల్మ్ నగర్ సమీపంలో ఉన్న చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ భవనంలో శ్రీ శ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం నిర్వహించిన ప్రాచీన కవుల వారసులచేఆధ్వర్యంలో జాతీయస్థాయి అవార్డుల ప్రధాన ఉత్సవంలో కడప జిల్లా కవులకు అవార్డులు ప్రధానం చేశారు. జిల్లాలోని బద్వేల్ నియోజకవర్గశీ పోరుమామిళ్లకి చెందిన ప్రముఖ కవి రచయిత బొల్లు రామ్మోహన్ , మరో ఉపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు, ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రముఖ కవి గొంటుముక్కల గోవిందు, పులివెందుల కు చెందిన కవి అల్లం రంగనాయకులు రాయల్ లకు వీరి ముగ్గురుకి ఈ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రాజమండ్రి ఎస్పీ కొండా నరసింహారావు దంపతులు, శ్రీశ్రీ కళా వేదిక సీఈవో కత్తిమండ ప్రతాపుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 162 కార్యక్రమాలను, కవి సమ్మేళనాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవి కంచర్ల గోపన్న వారసులు, శ్రీనాథ కవి వారసులు, ఏనుగు లక్ష్మణ కవి వారసులు,శ్రీరామదాసు వారసులు పాల్గొనడం విశేషం.

## ఏజెన్సీ బిడ్డకు అక్షరప్రవీణ జాతీయ పురస్కారం!..

### మన్యం కవి నూనె రమేష్ కు మండలప్రజల అభినందనలు!..





**వి.ఆర్.పురం,జనవరి21(ప్రజాజ్యోతి) :** తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీబుక్ ఆఫ్ రికార్డ్స్,గోదావరి సోషల్ అండ్ కల్చరలచవతీతీచసోసియేషన్,అంతర్జాతీయ సాహిత్య సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మన్యంకవి నూనే రమేష్ ను అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించారు.పోలవరం జిల్లా!ఏజెన్సీలోపుట్టి తెలుగుభాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం,తెలుగు సాహిత్యం, తెలుగుకళలు పరిరక్షణ సామాజిక సేవతో కూడిన కవితలు పాటలు వ్యాసాలు రాస్తూ!నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవాకార్యక్రమాలతో సాహితీ ప్రభంజనం సృష్టిస్తున్న మన్యం కవి నూనే రమేష్,ను ఈపురస్కారం వరించింది.అంతర్జాతీయ సాహిత్య సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాచీనకవుల వారసులచే నిర్వహించిన సాహితీ,సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేసారు.నూనే రమేష్ చేస్తున్న సేవలను గుర్తింపులభించడంపట్ల నూనే రమేష్,స్వగ్రామంలో గ్రామస్తులు, మండల ప్రజలు,ప్రముఖులు,విద్యావేత్తలు, కళాకారులు, ఆనందం వ్యక్తం చేశారు.నూనే రమేష్ ను అభినందించారు.శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్,శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం,శ్రీ శ్రీ కళా వేదక జాతీయ కన్వీనర్ టి పార్థసారథి,ప్రాచిన కవుల వారసులు విజయవాడలో జరిగిన జాతీయ సాహిత్య సభలో అవార్డు ప్రదానంచేశారు.నూనే రమేష్ తల్లితండ్రులు నూనే అజరయ్య శాంతి దంపతులు ఆనందోత్సవాల్లో ఉన్నారు.

# ఆమదాలవలస లో వైసీపీ పార్టీకి భారీ షాక్

- పార్టీకి గుడ్ బై చెపుతూ రాజీనామా ప్రకటించిన పప్పల రమేష్ కుమార్
- మాజీ స్పీకర్ తమ్మినేని ప్రధాన అనుచరుడిగా , మండల పార్టీ అధ్యక్షునిగా గతంలో విశేషంగా సేవలు
- తమ్మినేని గత విజయంలో కీలక పాత్ర వహించిన రమేష్
- టిడిపి కంచుకోటగా ఉన్న పొందూరు మండలాన్ని వైసీపీ వైపు మలచడంలో ఆయన కృషి కీలకం
- ఇతని రాజీనామా వైసీపీకి తీరని లోటని పలువురి అభిప్రాయం
- పార్టీలోని అంతర్గత సమస్యలు , నియోజకవర్గ ఇంచార్జి నియాకపం ,పలు సమస్యలే తన రాజీనామా కారణం : రమేష్ కుమార్ వెల్లడి
- పార్టీ పరిస్థితులు నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో లేవు
- ఇంచార్జి నియామకం నుండి నాయకుల మధ్య సమన్వయం దెబ్బతింది
- ఏకపక్షంగా సాగిన నియోజకవర్గ ఇంచార్జి నియామకం
- నియోజకవర్గంపై వైకాపా పార్టీ అధినేత ప్రత్యేక దృష్టి సారించాలి





**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మాజీ స్పీకర్ తమ్మినేని ప్రధాన అనుచరుడిగా , పొందూరు మండల పార్టీ అధ్యక్షునిగా విశేషంగా సేవలందించిన పప్పల రమేష్ కుమార్ వైసీపీ పార్టీ పదవికి ,ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ప్రకటించారు. దీంతో నియోజకవర్గంలో ఈయన రాజీనామా హాట్ టాపిక్ గా మారింది. వైఎస్సార్సీపీ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు రమేష్ కుమార్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేశారు. పార్టీకి క్లిష్ట పరిస్థితులు ఎదురైన సందర్భాలలో ముందుండి కార్యకర్తలకు ధైర్యం నింపుతూ ,గ్రామ స్థాయి నుండి పార్టీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రజా సంకల్ప యాత్రలో రాజమండ్రి నుండి ఇచ్ఛాపురం వరకు సుమారు 500 కిలోమీటర్ల మేర నడిచి జగన్మోహన్ రెడ్డికి భాగస్వామిగా నిలిచారు. దీంతో పాటు ఆమదాల వలస లో గతంలో తమ్మినేని విజయానికి ఈయన కీలక పాత్ర వహించారు. టిడిపి కి కంచుకోటగా పేరొందిన పొందూరు మండలాన్ని వైసీపీ వైపు మలచడంలో రమేష్ కుమార్ పాత్ర విశేషమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రామ గ్రామాల్లో తిరుగుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించడం ,యువతను ఆకర్షించడం ,కార్యకర్తలను సమన్వయంతో ముందుకు నడిపించడం ద్వారా పార్టీకి బలమైన పునాది వేసిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది.ఇటువంటి నిబద్ధత గల నాయకుడు రాజీనామా చేయడం వైసీపీకి తీరని నష్టం అని పలువురు నేతలు అభిప్రాయ పడుతున్నారు. ఈ సందర్భంగా పప్పల రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంఘటనలు , నియోజకవర్గంలో పార్టీలో నెలకొన్న కొన్ని అంతర్గత సమస్యలు , నియోజకవర్గ ఇంచార్జి నియామకంలో పార్టీ అధినేత ముఖ్య నాయకులకు సమాచారం అందించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం, స్థానిక నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం ,కార్యకర్తల మనోభావాలను తెలుసుకోకపోవడం లో పార్టీ విఫలం కావడం ఆయనను అసంతృప్తికి గురి చేసిందన్నారు.జగన్మోహన్ రెడ్డిపై తనకు అపారమైన అభిమానం ఉన్నప్పటికీ, పార్టీ పరిస్థితులు నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో లేకపోవడమే ఈ కఠిన నిర్ణయానికి కారణమన్నారు. జిల్లాలో అవహేళన రాజకీయాలు పెరిగిపోయాయని ,నాయకుల మధ్య సమన్వయం పూర్తిగా నశించిపోయిందన్నారు. జిల్లా.పార్టీ కార్యాలయం ఎక్కడుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని , జగన్మోహన్ రెడ్డి అభిమానుల్లో ,నాయకుల్లో ,కార్యకర్తల్లో అంతర్మథనం ఏర్పడిందన్నారు. ఇక్కడ జరుగుతున్న పరిస్థితులు అసలు పార్టీ అధినేత దృష్టికి వెళు న్నాయా లేదో తెలియడం లేదని , ఇప్పటికైనా వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆమదాలవలస నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి వహించాలని లేని యెడల భవిష్యత్ లో పార్టీ తీవ్ర నష్టానికి గురి అవుతుందని తెలిపారు. ప్రస్తుతం తాను ఏ పార్టీలో చేరడం లేదని ,భవిష్యత్ లో చేపట్టే తన రాజకీయ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. ఇతని రాజీనామా వైఎస్సార్సీపీ పార్టీపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది.

## పబ్లిక్ టాయిలెట్స్ పనులకు శ్రీకారం

- తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు



**దువ్వూరు,జనవరి 21 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల కేంద్రం లో పబ్లిక్ టాయిలెట్స్ పనులు మొదలుకు బుధవారం తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శెట్టి నాగరాజు, రమేష్, అర్షద్ పాల్గొన్నారు.

## సంకల్ప యాత్రకు సంఘీభావం తెలిపిన మన్నె సుబ్బారెడ్డి



**డోన్‌ప్రజాజ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు పై అభిమానంతో సినీ నిర్మాత బండ్ల గణేష్ దేవుడికి మొక్కు చెల్లించేందుకు షాద్ నగర్ నుంచి తిరుమల వరకు చేపట్టిన 'సంకల్పయాత్ర' కు కొత్తకోటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి కలిసి సంఘీభావం తెలిపుతూ సంకల్ప యాత్ర విజయం సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలిపారు.

## వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి

మైలవరం ఎస్సై డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి



**జనవరి 21 వీసీ పుల్లయ్య ప్రజా జ్యోతి జమ్మలమడుగు :** వాహనదారులు తప్పకుండా లైసెన్స్ ఉండాలని మైలవరం ఎస్సై శ్యాముందర్ రెడ్డి సూచించారు. బుధవారం నాడు మైలవరం గ్రామం లోని కెనాల్ రోడ్డులో ఆయన తన సిబ్బందితో వాహనాల తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడితే మీ ప్రాణాలను రక్షించుకోవడం సులభం అలాగే లైసెన్స్ తో మీ భవిష్యత్తుకు పునాది అని ఆయన వాహనదారులకు తెలిపారు. అదేవిధంగా రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు చలానా విధించారు. ట్రాఫిక్ నిబంధన తప్పనిసరిగా పాటించి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎడుగురాళ్లపల్లి ఈపీఎల్ సీజన్-2 విజేతగా కాటుకపల్లి

ఉత్కంఠభరిత ఫైనల్లో బొడ్డుగూడెంపై ఘన విజయం







**చింతూరు,జనవరి 21 (ప్రజాజ్యోతి):** 2026 సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎడుగు రాళ్ల పల్లి గ్రామంలో నిర్వహించిన ఎడుగురాళ్లపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్--2 క్రికెట్ టోర్నమెంట్ క్రీడా స్ఫూర్తితో విజయవంతంగా ముగిసింది.ఈ టోర్నమెంట్?లో మొత్తం ఇరవై రెండు జట్లు పాల్గొని గ్రామీణ క్రీడా ప్రతిభను చాటాయి. ఈ పోటీల్లో ఫైనల్?కు కాటుకపల్లి మరియు బొడ్డుగూడెం జట్లు చేరాయి.జనవరి 21న నిర్వహించిన ఫైనల్ మ్యాచ్?లో టాస్ గెలిచిన కాటుకపల్లి జట్టు ఫీల్డింగ్?ను ఎంచుకుం ది. ముందుగా బ్యాటింగ్ చేసిన బొడ్డుగూడెం జట్టు కాటు కపల్లి బౌలర్ల ధాటికి తట్టుకోలేక ఏడు ఓవర్లలో 31 పరుగులకే ఆలౌట్ అయింది.అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన కాటుకపల్లి జట్టు కేవలం 4.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుని ఘన విజయం సాధించింది.ఈ విజయంతో ఎడుగురాళ్లపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్--2 విజేతగా కాటుకపల్లి, రన్నరప్?గా బొడ్డుగూడెం జట్లు నిలిచాయి.ఫైనల్ మ్యాచ్?కు ముఖ్య అతిథిగా సీఆర్పీఎఫ్ ఉప పోలీసు అధికారి వేణు హాజరై క్రీడాకారులను అభినందించారు.అలాగే ఎడుగురాళ్లపల్లి సర్పంచ్ సవలం సతీబాబు,ఉప సర్పంచ్ బాబురావు ,సున్నం జోగయ్య, సవలం రామకృష్ణ,వల్లపు కుమార్ రాజు పాల్గొని విజేతలు,రన్నరప్ జట్లకు బహుమతులు అందజేశారు.గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేలా నిర్వహించిన ఈ టోర్నమెంట్?ను గ్రామస్తులు, క్రీడాభిమానులు ఘనంగా ప్రశంసించారు.

## జాతీయ అండర్-19 ఫుట్?బాల్ పోటీలకు నందవరం విద్యార్థిని ఈ. జ్యోతి ఎంపిక



**నందవరం జనవరి 21(ప్రజా జ్యోతి):**మండలానికి చెందిన విద్యార్థిని ఈ. జ్యోతి జాతీయస్థాయి అండర్--19 ఫుట్?బాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. ఈ నెల 23 నుంచి 28 వరకు మణిపూర్ రాష్ట్రం ఇంఫాల్?లో జరగనున్న జాతీయస్థాయి ఫుట్?బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హెచ్?ఎంరామకృష్ణ రాజు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, లతీఫ్, సూరజ్ పాల్గొన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఈ. జ్యోతిని వారు ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూనిక్ స్టోర్ కు లక్కి డిప్ ద్వారా లభించిన విశేష స్పందన

లక్కిడిప్ ద్వారా స్కూటీని కైవసం చేసుకున్న హుస్సేన్ బాషా



**చాగలమర్రి జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి పట్టణములో హీరో అండ్ టీవీఎస్ షో రూమ్ ఎదురుగా కనబడే యూనిక్ స్టోర్ ఆధ్వర్యములో డిసెంబర్ 21 వ తేదీ మొదలు పెట్టీ దాదాపుగా నెల వరకు లక్కిడిప్ కార్యక్రమాన్ని మొదలుపెట్టి 2026వ సంవత్సరం జనవరి 21వ తేదీ లక్కీ డిప్ లో పేరు తగిలిన వారికి ఎలక్ట్రిక్ స్కూటీ తో పాటు ఇతర బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో యూనిక్ స్టోర్ అధినేత అనీస్ పటాన్ , సోయబ్ పఠాన్ , రషీద్ పఠాన్ పాల్గొన్నారు. యూనిక్ స్టోర్ లో పర్చేస్ చేసిన కస్టమర్ బ్రిజేష్ పటేల్ మాట్లాడుతూ అత్యాధునికంగా చాగలమర్రి పట్టణములో ఎక్కడ లేని విధంగా యూనిక్ స్టోర్ ఏర్పాటు చేసినందుకు గర్వపడుతున్న అని తెలిపారు.ప్రొద్దుటూరు , హైద్రాబాద్ మహానగరాల్లో దొరికే బట్టల కన్నా రీజనబుల్ రెట్లతో పాటు అతి తక్కువ ధరకే మన చాగలమర్రి పట్టణములో బ్రాండెడ్ బట్టలు మన యూనిక్ స్టోర్ లో విక్రయిస్తున్నారు అని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.అదే విధంగా సామాన్య కస్టమర్లు కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అందుబాటు ధరల్లో యూనిక్ స్టోర్ లో ఇస్తున్నారు అని చాలా బట్టలు కొన్నామని ప్రభుత్వ ప్రాధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. లక్కిడిప్ కార్యక్రమంలో సోయబ్ పఠాన్ కుమార్తె సీహ చేతులమీదుగా ఓపెన్ చేయించారు.యూనిక్ స్టోర్ అధినేత అనీస్ పఠాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో లక్కీ డిప్ లాంటివి పెడతామని తెలిపారు.మొదటగా ఎలక్ట్రిక్ స్కూటీ లక్కిడిప్ ద్వారా పెయింటర్ పని చేస్తున్న కార్మికుడు కోటగడ్డ వీధికి చెందిన హుస్సేన్ బాషా అనే యువకుడికి లక్కి చాన్స్ తగిలింది.హుస్సేన్ బాషా మాట్లాడుతూ యూనిక్ స్టోర్ లో నేను కొన్న బట్టలకు నాకు లక్కిడిప్ ద్వారా ఇలాంటి స్కూటీ దక్కడం చెప్పలేనంత సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో రషీద్ పఠాన్ , సోయబ్ పఠాన్ , అనీస్ పఠాన్ , అజ్మల్ జబి,కాంప్లెక్స్ అష,దాదాపీర్,సుబ్బరాయుడు,కస్టమర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శివలీలలు హరికథ గానం



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణ నడిబొడ్డులో ఉన్న అగస్త్యేశ్వర ఆలయంలో జరుగుతున్న హరికథ సప్తాహములో భాగంగా నాలుగవ రోజు ఆలయ ఈవో మరియు సహాయ కమిషనర్ జే వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ అన్నమాచార్య కళాపిటం నాయిని లక్ష్మీకుమారి భాగవతారని వారిచే యడవల్లి రమణయ్య భాగవతర్ వారి సహకారంతో శివ లీలలు హరికథ గానం ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీ కుమారిని ఘనంగా సత్కరించారు.

## ఎంఆర్ఐస్కాన్ సిటీ స్కాన్ సేవలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటు లోకి తేవాలి

- ఎంపీజే



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్ :** ఎంఆర్ఐ స్కాన్ సిటీ స్కాన్ సేవలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటు లోకి తేవాలని ఎంపీజే పట్టణాధ్యక్షులు హుస్సేన్ భాష కోరారు. బుధవారం ఈ విష యమై వారు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్యం కోసం ఏర్పాటుచేసిన జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సిటీ స్కాన్ ఎంఆర్ఐ స్కాన్ సేవలు అందుబాటులో లేని కారణంగా ప్రైవేటు స్కానింగ్ సెంటర్లో గానీ లేదంటే కడప కర్నూల్ తిరుపతి ప్రాంతాలకు ప్రిఫర్ చేస్తున్నారని వివరించారు కావున ఇకనైనా పేద ప్రజల తరఫున ఆలోచించి సిటి స్కాన్ ఎంఆర్వ్ స్కాన్ సేవలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ కార్యదర్శి రఫిక్ అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 23న వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

## వైఎస్ఆర్సిపి ఐటి విభాగపు అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి



**తుగ్గలి జనవరి 21 ( ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల కేంద్రములోని వైఎస్ఆర్సిపి ఐటి విభాగపు అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి తన స్వగృహంలో ప్రాతికేయలతో మాట్లాడుతూ, పత్తికొండ పట్టణంలోనే గోపాల్ ప్లాజా నందు ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటలకు పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ దేవమ్మ అధ్యక్షతన జరుగుతుంది. ఈ సమావేశమునకు వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి శ్రీమతి బుట్ట రేణుక , కర్నూల్ మేయర్ బి. వై. రామయ్య , ముఖ్య అతిథులుగా హాజర వుతున్నారు. కావున ఈ సమావేశమునకు నియోజవర్గంలోనే వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి ఐటి విభాగపు అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

# రబీలో ప్రతి పంటను నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు



**తుగ్గలి జనవరి 21 (ప్రజా జ్యోతి) :** తుగ్గల మండల పరిధిలోని రైతులు ప్రస్తుతం రబీ కాలంలో వేసిన ప్రతి పంటను రైతులు తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు ఆదేశించారు, ఈ పంట నమోదు ద్వారా ప్రధానంగా విపత్తుల సమయాల్లోను, పంట బీమా, ధాన్యం అమ్మకాలు, పొందేందుకు వీలవుతుందని తెలిపారు. తుగ్గలి మండలంలో రవి 2025 26 క్రింద సాధారణ సాగు 12 వేలు ఎకరాలు ఇప్పటివరకు 11,500 ఎకరాలు పంట నమోదు కార్యక్రమం జరిగి ఉన్నది ,మిగిలిన కాళీ భూమిని కూడా ఏమీ పంట వేయలేదు అని రైతులు కచ్చితంగా నమోదు చేపించవలెను ,అలాగే రైతు యొక్క విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం ఈ నెల చివరి తేదీ కావున మీ ఆరచవతీతీచస్కే నందు తప్పకుండా ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేయించుకోవడం వలెను మండలంలో 1200 మంది ఇంకా పెండింగ్ ఉన్నారు,కందుల కొనుగోలు ఎనిమిది వేల రూపాయలతో మరియు డీసీఎంఎస్ పత్తికొండ వారు కొనుగోలు చేయుచున్నారు

# ఫోన్ లింకులే ఉచ్చు... జాగ్రత్త అంటూ మహిళలకు అవగాహన

## - ఎస్సై క్రాంతి కుమార్.



**జనవరి 21 (ప్రజాజ్యోతి / జీలుగుమిల్లి) :** జీలుగుమిల్లి మండలం ములుగులంపల్లి గ్రామంలోని డ్వాక్రా కమిటీ హాల్?లో డ్వాక్రా మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. రోజురోజుకు పెరుగుతున్న ఆన్?లైన్ మోసాలు, సైబర్ నేరాల నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు ఎలా జరుగుతాయి, మోసగాళ్లు ఉపయోగించే పద్ధతులు, ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకింగ్ లావాదేవీల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేయాల్సిన విధానాన్ని కూడా తెలియజేశారు.అలాగే మహిళల భద్రతకు ఎంతో ఉపయోగకరమైన శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించి, అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్?ను ఎలా వినియోగించుకోవాలో ప్రాక్టికల్?గా అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# సఖి సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారంతో నిర్వహించు సఖి సురక్ష కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగ పరచు కోవాలని మున్సిపల్ కమీషనర్ నరసింహరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 22.01. 2026 వ తేదీన పురపాలక సంఘ పరిధిలోని కోట వీధి గాంధీ నగర్ సురేంద్రనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాల నందు మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా" సఖి సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహిండం జరుగుతుందని తెలిపారు.మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించు ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచితముగా 3 రకముల ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు మరియు 16 రకముల ఆరోగ్య పరీక్షలు నిర్వహించ బడతాయని తెలిపారు. కావున ఈ సఖి సురక్ష పథకం ద్వారా 25 సం. పై బడిన మహిళలకు వైద్య పరీక్షలు, ఆధునిక యంత్ర సామగ్రితో, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సిఫార్సులు మరియు సేవలు, ప్రభుత్వ-ప్రైవేటు ఆసుపత్రులతో అనుసందానం చేస్తారని, దీర్ఘకాలిక వ్యాధులు రక్త పోటు, మధుమేహం, థైరాడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బుల పరీక్షలు చేస్తారని పోషకాహార లోపాలు (రక్త హీనత, విటమిన్ లోపం, ప్రోటీన్ లోపం, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్ ముందస్తు గుర్తింపు) మానసిక ఆరోగ్యం (డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, కౌన్సిలింగ్ అవసరాలు) ల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు,5 లక్షల వరకు ఆరోగ్య భీమ కవరేజ్, రిఫరల్ సౌకర్యం అవసరమైనప్పుడు ఆసుపత్రులకు సిఫార్సులు, టెలీ కన్సల్టేషన్ సేవలు కనీసం 4 సార్లు సదుపాయం కల్పిస్తారని తెలియజేశారు.

# బుట్టాయగూడెం అడవుల్లో పులి సంచారం ఖరారు

## - పాదముద్రలను నిర్ధారించిన అధికారులు.





**జనవరి.. 21..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మన్యం ప్రాంతంలో పెద్దపులి గర్జన కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా స్థానికులను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ఊహాగానాలకు అటవీ శాఖ తెరదించింది. బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం మరియు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుబ్బలమంగమ్మ తల్లి ఆలయ అటవీ మార్గంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అధికారులు అధికారికంగా నిర్ధారించారు. ?స్థానికులు అడవిలో భారీ పాదముద్రలను గుర్తించి భయభ్రాంతులకు గురవడంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాదముద్రల కొలతలను సేకరించారు. అవి పరిమాణంలో పెద్దవిగా, స్పష్టంగా ఉండటంతో అది పూర్తి స్థాయి ఎదిగిన పెద్దపులిగా అధికారులు నిర్ధారించారు. పులి అడుగుజాడలు ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలోనే ఉండటం ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**యాత్రికులకు హై అలర్ట్:** గుబ్బలమంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లే భక్తులారా.. గమనించండి! అటవీ మార్గంలో ఏ క్షణమైనా పులి ఎదురుపడే ప్రమాదం ఉంది. దర్శనానికి వెళ్లేవారు సొంత రిస్కుతో కాకుండా, అధికారుల సూచనలు పాటించాలి.సూర్యాస్తమయం తర్వాత అటవీ సరిహద్దు గ్రామాల్లో ప్రజలు ఎవరూ బయట తిరగవద్దని, ఇళ్ల తలుపులు వేసుకుని ఉండాలని అధికారులు ఆదేశించారు.పశువుల కాపరులకు హెచ్చరిక పులి తన ఆహారం కోసం పశువుల మందలపై దాడి చేసే అవకాశం మెండుగా ఉంది. కాబట్టి పశువులను అడవిలోకి తోలడం ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే. పులి ఎటువైపు వెళ్తుందో నిశితంగా గమనిస్తున్నారు.కూంబింగ్ ఆపరేషన్ ప్రత్యేక శిక్షణ పొందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ప్రొటెక్షన్ వాచర్లు ఆయుధాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు.

**ప్రజలు పాటించాల్సిన అత్యవసర రక్షణ చర్యలు:** అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే 10-15 మంది సమూహంగా, కర్రలు, టార్చ్ లైట్లతో వెళ్లాలి.పులికి మనుషుల వాసన లేదా శబ్దం తెలిస్తే సాధారణంగా దూరంగా వెళ్తుంది. కాబట్టి వెళ్లేటప్పుడు డప్పులు కొట్టడం లేదా సెల్ ఫోన్లలో పెద్దగా పాటలు పెట్టడం చేయండి. పశువుల పాకల చుట్టూ ఎత్తైన ముళ్ల కంచెలను ఏర్పాటు చేసుకోండి. రాత్రి వేళల్లో పాకల వద్ద మంటలు వేయడం వల్ల క్రూర మృగాలు దగ్గరకు రావు.

**వదంతులు నమ్మవద్దు:** సోషల్ మీడియాలో వచ్చే పాత వీడియోలను చూసి భయపడవద్దు కేవలం అటవీ శాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మండి.పులి కనిపిస్తే సెల్ ఫోన్లతో ఫొటోలు తీయడానికి లేదా దానిని వెంబడించడానికి ప్రయత్నించడం ఆత్మహత్యాసదృశ్యం. మీ ప్రాణాలను పణంగా పెట్టకండి. పులి జాడ తెలిస్తే వెంటనే అటవీ శాఖ కు సమాచారం ఇవ్వండి.

# సోలార్ ప్రాజెక్టు పనులపై దృష్టి సారించాలి!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఏపీఎస్పీడిసిఎల్, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన అన్నిరకాల పెండింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతిలోని ఏపీఎస్పీడిసిఎల్ సిఎండి ఛాంబర్ లో.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పవర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్.. ఎపిఎస్పిడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తో కలిసి.. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి విద్యుత్, సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై ఏపీఎస్పీడిసిఎల్ సర్కిల్ పరిధిలోని ప్రాంతీయ జిల్లాల కలెక్టర్లు, సంబందిత ఎసచవతీతీచ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యి.. జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు.సీఎస్ విసి ముగిసిన ఆనంతరం.. జిల్లా కలెక్టర్ డం శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. పిఎమ్ -కుసుమ్ కాంపోనెంట్-సి: ఎఫ్ ఎల్ ఎస్ పురోగతి, పిఎమ్ -సూర్య ఘర్ యు ఎల్ ఏ మోడల్ పురోగతి, ప్రధానమంత్రి-సూర్య ఘర్ వినియోగదారుల క్యాపెక్స్ మోడల్స్ పురోగతి, ఆర్డిఎసచవతీతీచస్ పనుల పురోగతి - నష్ట తగ్గింపు మరియు ఏఎమచవతీతీచఎస్పి పురోగతి, పిఎమ్ ఈ-డ్రైవ్ పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు, సూచనల మేరకు.. 2026 డిసెంబర్ నాటికి పిఎం కుసుమ్ పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్న వ్యవసాయ పంప్ సెట్ల ఇష్టలేషన్ పూర్తి కావాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ (ఎఫ్.ఎల్.ఎస్.) కు సంబంధించి రానున్న ఆరు నెలల్లో భూసేకరణ ప్రక్రియ, ఫీడర్ల ఏర్పాటు తదితర పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పిఎంఎస్ జీఎంబీవై యూఎల్ ఏ మోడల్ నిర్మాణ ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని ఆరు ప్రాంతాలలో సుమారు రూ.2,622 కోట్ల పెట్టుబడితో.. 437 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యంతో వివిధ డెవలపర్స్ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఏవైనా భూసేకరణ పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ జిల్లా ఎస్.ఈ. రమణ, నెడ్ క్యాప్ జిల్లా కో ఆర్డినేటర్ ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 21 :** సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం రుద్రవరం లో వ్యవసాయ అధికారి జి. సుమతి ఎంపీడీఓ ఎన్.భాగ్యలక్ష్మిఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండలంలోని 10 గ్రామాలలో రైతులకు ఉచితంగా ఎలుకల నివారణకు బ్రోమోడేయోలిన్ అనే మందును ఉచితంగా ఇవ్వడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి రైతులను ద్దేశించి మాట్లాడుతూ రుద్రవరం మండలం లో రబీ సీజన్ కు సంబందించి 15650 ఎకరాలలో వరి సాగు చేయడం జరిగింది. వరి పంటలో ప్రదానంగా ఎలుకలు ఎక్కువగా నష్టం కలుగచేయడం వలన దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది కావున రైతులు తప్పనిసరిగా ఎలుకల నివారణ కొరకు 100 గ్రాముల విషపు ఎర కోసం 2 గ్రాముల బ్రోమోడేయోలిన్ మందు 96 గ్రాముల నూకలు 2 గ్రాముల నూనె కలిపి పొలం గట్లపైన ఎలుకల బోరియల దగ్గర 10 గ్రాముల చొప్పున పెట్టడం వలన ఎలుకలను నివా రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు రాజు, ఫహీమ తబస్సుమ్, రైతు సేవా కేద్రం సిబ్బంది వాసవి, భవాని మరియు రైతులు పాల్గొన్నారు.

# కుందిర్పి మండలంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జోరు.

## అనంత వెంకరామిరెడ్డిని కలిసి బ్రహ్మోత్సవానికి ఆహ్వానించిన మండల వైసీపీ నాయకులు.

## మాజీ ఎంపి రంగయ్యకు ఆహ్వాన పత్రికను అందించిన వైసీపీ నాయకులు.





**కళ్యాణదుర్గం : జనవరి 21,(ప్రజా జ్యోతి), డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందుర్పి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర్లు స్వామి బ్రహ్మ రథోత్సవ ఆహ్వాన పత్రికను నేడు కుందుర్పి మండలం వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్,మారుతేశ్వరి రామ్మూర్తి,ఆలయ ధర్మకర్త,సత్య నారాయణ శాస్త్రి కలిసి అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ఈ నెల 23వ,తేదీన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మ రథోస్థవానికి తప్పకుండా రావాలని పత్రికను అందించి ఆహ్వానించారు.అలాగే కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం వైయసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ను కూడా వారి స్వగృహమునందు,మర్యాదపూర్వకంగా కలసి,కుందుర్పి మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర్లు స్వామి రథోస్థవానికి కుటుంబ సమేతంగా రావాలని మర్యాద పూర్వకంగా ఆహ్వాన పత్రికను అందజేసి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు.ఈ క్రమంలో సర్పంచ్ మారుతీశ్వరి రామూర్తి,వైస్.ఎంపిపి శ్రీ లక్ష్మి అజయ్ బాబు,మండల కన్వీనర్ కె.హనుమంత రాయుడు,మాజీ జడ్పీటీసీ సభ్యులు రాజ్ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# కాకునూరు కృష్ణార్జునరావుకు జాతీయ ప్రతిభా పురస్కారం



**కూనవరం,జనవరి 21 (ప్రజాజ్యోతి):** విజయవాడ లోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సాహిత్య,సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా,కూనవరం మండలం, చూచిరేవులగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, శ్రీ స్వామి వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ కాకునూరు కృష్ణార్జునరావు వారి విశిష్టమైన సాహితీ సేవలు, సృజనాత్మక ప్రతిభను గుర్తించి జాతీయ ప్రతిభా పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ప్రాచీన కవులైన భక్త రామదాసు, శ్రీనాధుడు, ఏనుగు లక్ష్మణ కవి వారి సాహిత్య వారసత్వాన్ని కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం విశేషమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనను జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ప్రధాన కార్యదర్శి పార్థసారథి తదితరులకు కాకునూరు కృష్ణార్జునరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని,భవిష్యత్తులోనూ సాహిత్య,విద్యారంగాల్లో సేవలను కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ తనిఖీలు




**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్ ...** బద్వేల్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వి. మల్లేష్ బుధవారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సంజీవిని హాస్పిటల్లోని స్కానింగ్ సెంటర్, మెడికల్ స్టోర్ ల్యాబ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సత్యదేవ్ హాస్పిటల్ను సందర్శించి అక్కడ అందుతున్న ఓపి సేవలు, ల్యాబ్ మరియు మెడికల్ స్టోర్ నిర్వహణను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వైద్యాధికారి డాక్టర్ పి. శరత్ చంద్ర, హెల్త్ సూపర్వైజర్ వి. శివరామిరెడ్డి, డి. వెంకటేశ్వర్లు, కె. వీరాంజనేయులు ఆయా ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ వేగవంతం చేయండి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**కాట్రేనికోన ప్రజాజ్యోతి జనవరి 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం రీ సర్వే అనంతరం ఖచ్చిత త్వం రాజముద్ర తో కూడినపట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్య క్రమం ద్వారా రైతుల భూ హక్కులను బలోపేతం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ అన్నారు బుధవారం మండల పరిధిలోని దొంతికుర్రు గ్రామంలో రీ సర్వే అనంతరం రాజ ముద్ర తో కూడిన పట్టాల పంపిణీ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ భూ యజమా నులకు భావితరాల వారికి వివాదరహిత భూములను అందించేందుకు శ్రీరామరక్ష అన్నారు ఈ కార్యక్రమం రైతులలో నమ్మకాన్ని, పారదర్శ తను పెంచుతుం దన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్? ఆదేశిస్తు న్నారు. రీసర్వే తప్పులను సరిచేసి, రాజముద్రతో కూడిన కొత్త పుస్తకాలు ఉచితంగా అందిస్తామని, రైతులు గ్రామసభలకు తప్పక హాజరుకోవాలని సూచించారు.రైతులకు భూసమ స్యలు లేకుండా చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. కొత్త పాస్ పుస్తకాలు సిద్ధం చేసి, ఈకేవైసీ పూర్తి చేసి ~= కోడ్?లతో పారదర్శకతను నెలకొల్పుతున్నామని హామీ ఇచ్చారు రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో గ్రామసభల ద్వారా ప్రతి నెల మొదటి వార ంలో పంపిణీ జరుగు తోంద న్నారు.తప్పులు సరిచేసి, భూ యాజమాన్ల కు ఉచితంగా



చేస్తున్నామ న్నారు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సాంకేతి క సమస్యలు త్వరగా పరి ష్కరిస్తారన్నారు. అదే విధంగా రీసర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, భూ యజమానుల హక్కులను మరింత పారదర్శకంగా, భద్రంగా నమోదు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముంద డుగు వేసిందన్నారు ఆర్డీవో కే మాధవి ప్రసంగిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా, రాజము ద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఉచితం గా అందించడం జరుగుతోందన్నారురీసర్వే ద్వారా భూ సరిహద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు శాస్త్రీయంగా నమోదు చేయబడ్డాయన్నారు దీని వల్ల భూ వివాదాలకు తావు లేకుండా, రైతులకు తమ భూములపై సంపూర్ణ హక్కులు లభిస్తాయన్నారు అలాగే బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొంద డంలో ఈ పాస్ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారురైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాల్లోని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు వాటిని రెవెన్యూ సిబ్బంది సరిదిద్దు ఇస్తార న్నారు. జిల్లా యంత్రాంగం రైతులకు పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమా న్ని సద్వినియోగం చేసు కుని, ప్రభుత్వంపై నమ్మ కంతో ముందుకు సాగా లన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రవి కిరణ్, ఎంపీడీవో రాజేశ్వరరావు సర్పంచి జి ఈశ్వరి మత్స్యకార సంఘం డైరెక్టర్ నాగిడి నాగేశ్వర రావు , ఆర్ ఐ. విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 21 :** రుద్రవరం మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు టిడిపి మండల కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులుశెట్టి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆర్ నాగులవరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల సమీపంలోని కాలనీలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ 10 లక్షల ఉపాధి హామీనిధులతో రోడ్డు నిర్మాణాలు చేపట్టామన్నారు. సిసి రోడ్లు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెక్కల మనోహర్ రెడ్డి, మజ్జిగ చంద్ర గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికి నమస్కారం!...



**వి.ఆర్.పురం,జనవరి21(ప్రజాజ్యోతి)**ప్రజా ధర్బార్,మన రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి,అధ్యక్షుతన పోలవరం జిల్లా,వరరామచంద్రాపురం మండలంమండల ప్రజాపరిషత్ కార్యాలయంనందు 23.01.2026 శుక్రవారంఉదయం 10 గంటలకు,హాజరవుతున్నారు. శాసనసభ్యు రాలు మిరియాల శిరీషాదేవి,అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహి ంచడం జరుగుతుంది.అధికారులు, అందరూ తప్పకుండా హాజరుకావాలని ఎం.పి.డి.ఓ, ఇమ్మానియల్,సూచించారు.మన మండలపరిధిలోని అన్ని డిపార్ట్మెంట్స్ అధికారు లు సంబంధిత రికార్డులు సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావలసిందిగా!ఆదేశించడం అయినదని వివరించారు.

## దేవర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బొజ్జమ్మ



**దేవనకొండ జనవరి 21 (ప్రజా జ్యోతి) ...**మండల పరిధిలోని పి. కోటకొండ గ్రామంలో మారెమ్మ దేవర మహోత్సవాలు బుధవారం ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కార్యక్రమానికి ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు ఆహ్వానం మేరకు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్, మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, ఆలూరు మార్కెటయార్డ్ చైర్మన్ బిలేకల్ వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని బ్రహ్మ దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, టిడిపి నాయకులు రాందాస్ గౌడ్ ,వెంకట స్వామి గౌడ్ ,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, టీడీపీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో మండల అధ్యక్షులకు శిక్షణా తరగతులు



**తాళ్లపూడి, జనవరి21, ప్రజాజ్యోతి న్యూస్...** తెదేపా కేంద్ర కార్యాలయం మంగళగిరిలో పార్టీ మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమం సోమవారం ఉదయం ఆరు గంటలకు యోగాతో ప్రారంభించడం జరిగిందని. ఈ శిక్షణ కార్యక్రమానికి తాళ్లపూడి మండలం నుండి హాజరైన టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అశోక్ బాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, దీపక్ రెడ్డి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ అందించారన్నారు.ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ యొక్క సిద్ధాంతాలు, నైతిక విలువలు, నాయకుల పాత్రలు– బాధ్యతలు తదితర అంశాలపై వివరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులను తయారుచేసే ఒక విశ్వవిద్యాలయం అని కష్టపడిన కార్యకర్తకు తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించే ఘనత టిడిపి సొంతమన్నారు

## జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో హెల్మెట్‌పై అవగాహన సదస్సు

" హెల్మెట్ ధరించండి – సురక్షితంగా ఇంటికి చేరండి."

" నిబంధనలు పాటిద్దాం – ప్రమాదాలను నివారిద్దాం."

" క్షణం జాగ్రత్త – నూరేళ్ల ఆయుష్షు."



**జనవరి..21.. (ప్రజాజ్యోతి జీలుగుమిల్లి ) ...** జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాల్సిన అవసరంపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి ప్రమాదాల సమయంలో హెల్మెట్ లేకపోవడం వల్ల ఎదురయ్యే ప్రాణనష్టం ఎంతటి తీవ్రత కలిగిస్తుందో పోలీసులు స్పష్టంగా వివరించారు.హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా విలువైన మానవ ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్య అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడపకుండా, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గడమే కాకుండా కుటుంబాలకు కలిగే మానసిక వేదనను కూడా నివారించవచ్చని పోలీసులు తెలిపారు. ఈ అవగాహన సదస్సు ద్విచక్ర వాహనదారుల నుంచి మంచి స్పందనను పొందింది.

## కలగట్ల గ్రామంలో డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**ఎమ్మిగనూరు జనవరి 21(ప్రజా జ్యోతి):** మండలం కలగొట్ల గ్రా మంలో ఏర్పాటు చేసిన శిబిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఏ విధంగా డ్రాఫ్ట్ పట్టా దారు పాస్ పుస్తకా న్ని ఎలా తయారు చేశారు అని పరిశీలిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ రైతులకు డ్రా ఫ్ట్ పాస్ పుస్తకాల గురిం చి క్షుణ్ణంగా వారికి అర్థమయ్యేలాగా వివరించాలని, అందులోని పేరు , పొలం విస్తీర్ణం పేరులోని ఏమైనా పొరపాట్లు ఉన్నాయా, విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయా అన్న వివరాలు రైతు పరిశీలించుకునే విధంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. రైతుల ఆమోదం తర్వాతనే పట్టాదారు పాసుపుస్తకం ప్రింటింగ్ జరగాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం డ్రాఫ్ట్ కాపీని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మనవరరామచంద్రాపురంలో!..అందరికి నమస్కారం!... మీసమస్యలు పరిస్కారం కోసం!.. మీ ముందుకు!..మనశాసనసభ్యురాలు!..

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..



**వి.ఆర్.పురం,జనవరి21(ప్రజాజ్యోతి)**ప్రజా ధర్బార్,మన రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,అధ్యక్షుతన పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం మండలంమండల ప్రజాప రిషత్ కార్యాలయంనందు 23.01.2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు,హాజరవుతున్నారు. శాసనసభ్యు రాలు మిరియాల శిరీషాదేవి,అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది.అధికారులు, అందరూ తప్పకుండా హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు బొర్రా నరేష్ కుమార్,సూచించారు.మన మండలప రిధిలోని ప్రజలు తమ తమ సమస్యలను నేరుగా ప్రజా ధర్బార్ లో విన్నవించు కోవాలని కోరారు.మీకోసం మీ సమస్యల పరిస్కారం కోసం మీ ముందుకు మన శాసన సభ్యురాలు వస్తున్నారని వివరించారు.అన్నీ డిపార్ట్మెంట్స్ అధికారులు సంబంధిత రికార్డులు సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావలసి ందిగా!ఆదేశించడం అయినదని వివరించారు.

## రాపాక గ్రామంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం రాపాక గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ ఆధ్వర్యంలో జెడ్పీహెచచవతీతీచస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శారదాంబ పర్యవేక్షణలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థిని ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ శేషగిరి రావు ,గొల్లయ్య , సూర్యనారాయణ ,శివ పాల్గొన్నారు.

## ఈ క్రాప్ పంట నమోదు పరిశీలన






**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం దల్లవలస రైతు సేవా కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె త్రినాథ స్వామి,మండల వ్యవసాయ శాఖ అధికారి ఏం శ్రీనివాస బాబు సంయుక్తంగా పరిశీలించారు. గ్రామస్థాయిలో వి. ఏ. ఏ లు ఏ విధంగా సిద్ధమై రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ క్రాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె త్రినాథ స్వామి మాట్లాడుతూ పంట విస్తీర్ణం ,పంట రకం ,సాగు కాలం వంటి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తప్పులేని నమోదు జరిగితేనే ప్రభుత్వం నుండి పథకాలు ,సబ్సిడీలు ,పంట బీమా వంటి ప్రయోజనాలు రైతులకు సకాలంలో అందుతాయన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించి ,పంట నమోదు సరిగ్గా చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు రైతులు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. దీనికి స్పందించి సమస్యలను త్వరగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె సుధీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు ,రైతులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు వాండ్రంగి గ్రామస్తుల ఇక్కట్లు

- అడుగుపెట్టడానికి వీలు లేనంతగా పెరిగిన ముళ్ళ పొదలు
- విద్యుత్ లైట్లు కూడా లేని అధ్వాన పరిస్థితి
- అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకొని వైనం
- ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద దృష్టికి తీసుకువెళ్లిన స్థానికులు
- సొంత నిధులతో ముళ్ళ పొదలు తొలగింపుతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టిన స్వామి శ్రీనివాసా నంద

**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:**జి సిగడాం మండలం వాండ్రంగి గ్రామంలో దహన సంస్కారాలకు సరైన సౌక ర్యాలు లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడు గు కూడా పెట్టలేనంతగా శ్మశాన వాటిక మొత్తం ముళ్ళ పొద లతో నిండిపోవడంతో పాటు విద్యుత్ లైట్లు కూడా లేకపో



వడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు .ఈ విషయం పై పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ సమస్యను



ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి గ్రామస్తుల సమస్యను తన సమస్యగా భావించి సొంత నిధులతో పలు కార్యక్రమాలు చేపట్టారు. జేసీబీ సహాయంతో స్మశాన వాటికలో ఉన్న ముళ్ళ పొదలను తొలగించడంతో పాటు రెండు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. వారం రోజుల్లోగా విద్యుత్ లైట్లు వేయను న్నామని ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసా నంద తెలిపారు.

## విబి జి రాంజీ ఉపాధి హామీ పథకం వద్దు





**పత్తికొండ జనవరి 21 ( ప్రజా జ్యోతి) ..** వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకం వద్దు 2025లో వచ్చిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ చట్టం కావాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని స్థానిక కొండగిరి కాలనీలో ఇంటింటి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, సీనియర్ నాయకులు రంగారెడ్డి మాట్లాడుతూ విబి జి రాంజీ పథకాన్ని ఎన్ డి ఏ ప్రభుత్వం తీసుకురావడం వెనుక 2005లో వాము పక్షాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రూపుమాపి కొన్ని రోజుల తర్వాత వీబి జి రాంజీ పథకాన్ని కూడా పూర్తిగా ఎత్తివేసే కుట్ర పన్నుతున్నారని దీన్ని గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పని చేసే ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న, చికామణి, జిల్లా నాయకులు దస్తగిరి, సిఐటియు మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు గోపాల్, రాజుల కారన్న, తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి, నీటి పన్ను చెల్లించండి



### మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్

**గుంతకల్లు జనవరి 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం ఇంటిపన్ను, నీటి పన్ను వసూళ్ల పై సచివాల యం సిబ్బందితో బుధవారం మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణము నందు అధిక బకాయిలు ఉన్న ఇంటి, నీటి పన్నులపై ప్రతి ఒక్కరితో సకాలంలో పన్నులు చెల్లించే విధంగా సచివాలయం ఇబ్బంది చూడాలని సూచించా రు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్, డిఈ రవి ప్రకాష్ నాయుడు,ఏఈ సుదర్శన్, ఏఈ హరికృష్ణ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎర్రిస్వామి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తిలో హృదయ విదారక ఘటన



**గుత్తి జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్...** గుత్తిలోని కుంట కట్ట వద్ద అప్పుడే పుట్టిన ఆడ నవజాత శిశువును కసాయి వ్యక్తులు వదిలి వెళ్లారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శిశువును పరిశీలించారు. అయితే అప్పటికే మృతి చెందింది. ఆస్పత్రికి తీసుకెళ్లారు. శిశువును వదిలిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. నవజాత శిశువు మృతిపై విచారణ గుత్తిలోని కుంట కట్ట వీధిలో ఓ ఇంటి వద్ద బుధవారం మృత ఆడ నవజాత శిశువు దొరికిన విషయం తెలిసిందే. ఎవరు వదిలిపోయారు? అనే విషయంపై సీఐ రామారావు, సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజేశ్వరి పూర్తిస్థాయిలో విచారణ, దర్యాప్తు చేపట్టారు. స్థానికులే అక్కడ మృత శిశువును పడేశారా? లేక ఇతర ప్రాంతాలు వారు వదిలివేశారా? అనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేపట్టారు. శిశువు దొరికిన ప్రాంతంలో కూడా విచారణ చేపట్టారు.

## గుంతకల్లు బిజెపి నూతన కమిటీ ఎన్నిక



**గుంతకల్లు జనవరి 21 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ న్యూ టౌన్ పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు అధ్యక్షతన బుధవారం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పాల్గొని 17 మంది నూతన కార్యవర్గ సభ్యులను ఎంచుకోవడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా మరియు రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. గుంతకల్లు న్యూ టౌన్ అధ్యక్షులుగా వాసం రవి బాబు, ఉపాధ్యక్షులు వి. దుర్గా లక్ష్మి, కె. సారితా బాయి,సి. చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శు లు సి. సంతోష్ కుమార్, బోయపాటి దేవి ప్రసాద్, కార్యదర్శులు పల్లి ఉషా కిరణ్,అరుముల్ల ప్రసాద్, కురుబ మహేష్, కార్యవర్గ సభ్యులు వై.అశోక్,ఏరుకుల వినోద్,వడ్డే బాల ముని స్వామి,కె. థిమ్మప్ప,బి. రామంజినేయులు,కె. హరి కృష్ణ,ఏరుకల గణేష్, న్యాయ సలహాదారులుగా టక్కెర రాజు లను ఎన్నుకున్నారు.

# జూనియర్ కళాశాలలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే సురేంద్ర బాబు ను ఆహ్వానించిన అధ్యాపక బృందం.

### పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు 50 వేల విరాళం.

### యువత చారిటబుల్ ట్రస్ట్ లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని.

**కళ్యాణదుర్గం : జనవరి 21,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. ..** కంబదూరు మండల కేంద్రంలోను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన సరస్వతి మాత,వరసిద్ధి వినాయక స్వామి ప్రార్థన మందిరాల ప్రారంభోత్సవానికి రావాలని కళాశాల అధ్యాపక బృందం నేడు ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని కలిసి ఆహ్వానించారు.కళ్యాణదుర్గం మండలం







మానిరేవు గ్రామంలో వచ్చే నెల 15న పెద్దమ్మ తల్లి విగ్రహావిష్కరణ కోసం గ్రామస్థులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు విగ్రహ ప్రతిష్ట కోసం తన స్వంత నిధులు 50 వేల రూపాయల నగదును వారికీ అందజేశారు.అదే విధంగా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన యువత సమాజాసేవలో తాము ఉండాలనే సంకల్పం,పదిమందికి తాము కొంత సాయం చేయడం కోసం యువత చారిటబుల్ ట్రస్ట్ అనే పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ లోగోను నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత బాధ్యతగ మెలిగి సమాజంలో వారికీ చేతనైన సహాయం చేయాలని,యువతకు ఇలాంటి మంచి ఆలోచన రావడం చాలా మంచిదని ఇలాగే ముందుకు సాగాలని వారు తెలిపారు.

# జిల్లాలో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

**బాపట్ల జనవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ..** జిల్లాలో చేపట్టిన కీలక మౌలిక సదుపాయాల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్?లో ఆక్వా పార్కు, మత్స్యకార రంగం, వైద్యశాలలు, పాఠశాలలు, వసతి గృహాల నిర్మాణాల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.నిజాంపట్నంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు, ఫిషింగ్ హార్బర్ పనులు ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మత్స్యకారుల సౌకర్యార్థం రూ.2.64 కోట్లతో నిర్మిస్తున్న ఫెసిలిటీ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.గ్రామీణ వైద్య సేవల బలోపేతమే లక్ష్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పథకం కింద జిల్లాకు మంజూరైన 173 గ్రామీణ వైద్యశాలల నిర్మాణాలను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. ఇప్పటికే 38 వైద్యశాలలకు స్థలాలు గుర్తించగా, మిగిలిన వాటికి వారం రోజుల్లో స్థల కేటాయింపులు పూర్తి చేయాలన్నారు. పది రోజుల్లో





అంచనాలు రూపొందించి, నెల రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.ఆరోగ్య అభియాన్ కింద చేపట్టిన అభివృద్ధి పనులు, వైద్య విధాన పరిషత్ ద్వారా రూ.37.84 లక్షలతో చేపట్టిన భవన నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయుష్ శాఖకు మంజూరైన రూ.60 లక్షల నిధులతో సంబంధిత వైద్యశాలల భవన నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. చీరాలలో క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే ఆర్టిజం, భవిత కేంద్రాల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లు, వర్షపు నీటి ఇంకుడు గుంతలు, క్రీడా మైదానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు మంజూరైన రూ.2.86 కోట్ల నిధులతో పనులు వెంటనే ప్రారంభించి, టెండర్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. వసతి గృహాల పరిసరాల్లో ఎలుకల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మత్స్య శాఖ జేడీ గాలి దేముడు, డీఈవో శ్రీనివాస్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డీసిహెచ్?ఎస్ కోఆర్డినేటర్ పద్మావతి, పీఆర్ ఈఈ రాజన్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి..!

### ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ..** జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల నిర్మాణ పనులను ఈ ఆర్థిక సవత్సరంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లా మినరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల పెండింగ్ పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి రెండవ వారంలోగా పనులను పూర్తి చేసి ప్రారంభం కానీ పనులను రద్దు చేయాలన్నారు.అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన అన్ని రకాల నిర్మణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో.. ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఎంపికైన మండలాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అంతేకాకుండా ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బి, ఎసచవతీతీచసచవతీతీచ, హౌసింగ్, డబ్ల్యుఆర్డీ, డ్వామా, మైన్స్, తదితర శాఖల జిల్లా అధికారులు తదితర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బిర్యాని హోటళ్ళను తనిఖీ చేసిన జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్



**ఎమ్మిగనూరుజనవరి 21 (ప్రజా జ్యోతి) :**కల్తీ,అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే బిర్యానీ హోటళ్ళను సీజ్ చేసి యజమానులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ హెచ్చరించారు. పట్టణంలో వివిధ బిర్యాని హోటల్లో ఆహారపదార్థాల నాణ్యతపై వచ్చిన ఫిర్యాదుపై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారుల బృందం పలు హోటళ్ళపై తనిఖీలు చేశారు.ఆహారం తయారీ, పరిశుభ్రత,తయారీకి వాడే వస్తువు లు తదితర అంశాను పరిశీలించారు. పట్టణంలో శివ సర్కిల్ కూడలి లో సుభాన్,స్టార్,కాసిం,మహమ్మద్ సైఫిన్ బిర్యాని హోటల్లు తనిఖీ చేసి ఆహారపదార్థాల నమూనాలను సేకరించి ఫుడ్ లేబొరేటరీకి పంపిస్తామని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### – ప్రతీ ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటాలి

### – ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా ఫల ,పూల మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొని స్తానిక ప్రజలకు ఫల ,పూల మొక్కలను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటాలని , పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. తద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చునన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించుకోవడానికి పరిసరాల పరిశుభ్రత అత్యంత అవసరమని తెలిపారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల భారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు , స్థానిక నాయకులు , కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### ఎస్సై ఏం వెంకటేశ్వర నాయక్



**కనిగిరి, జనవరి 21 ప్రజాజ్యోతి ...** సిఎస్పురం మండలంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ హెచ్చరించారు బుధవారం మండల కేంద్రంలోని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ప్రదేశాల్లో ఎస్సై దాడి చేశారు మద్యం సేవిస్తున్న పలువురు గుర్తించి వారి చేత ఆ ప్రదేశంలో శుభ్రం చేయించారు ఈ సందర్భంగా ఎసచవతీతీచ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం ఇంటింటికి ప్రచారం

**గుంతకల్లు జనవరి 21 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పుతోపాటు సవరణ లను వ్యతిరేకిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పాత ఉపాధి హామీ చట్టాన్ని యధావిధింగా కొన సాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రూపొం దంచిన కరపత్రాలను బుధ వారం గుంతకల్లు మండలం లోని ధోనిముక్కల, మల్లేపల్లి, పులగుట్టపల్లి, పైతాండ, కింద తండా, నెలగొండ, వెంకటం పల్లి, దంచర్ల, పాతకొత్త చెరు వు, నరసాపురం, నక్కలదొడ్డి, తిమ్మాపురం పలు గ్రామాల ప్రజలతో కలిసి కరపత్రాలు, గోడ పత్రాలు విడుదల చేస్తూ,పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడు తూ స్వాతంత్ర్యం తర్వాత గ్రామీణ ప్రజలకు పని హక్కు గా వచ్చిన ఒకే ఒక్క చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నారు. 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో ఈ చట్టాన్ని తీసుకొచ్చిందన్నా రు. అంతేగాకుండా ఈ చట్టా న్ని మన జిల్లాలోనే ప్రారంభిం చడం గర్వకారణమన్నారు. ఈ చట్టం వచ్చిన తర్వాత వ్యవసాయ కూలీలు, పేద రైతులు, ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆత్మహత్యలు, వలసలు తగ్గడా నికి ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. అలాంటి చట్టాన్ని పేరు మార్పు తోపాటు అనేక సవరణలు చేయడం బాధాకర మన్నారు.



ముఖ్యంగా గతంలో ఈ చట్టానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చేదని, మోది కొత్తచట్టం ప్రకారం 60 శాతం నిధులే కేటాయించేం దుకు నిర్ణయించడం బాధాకర మన్నారు. అంతేగాకుండా సంవత్సరంలో 60 రోజులు పనులు పెట్ట బోమని చట్టం చేసిందన్నారు. దీంతో చట్టం మనుగడే ప్రమా దంలో పడింద న్నారు. రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్ష పార్టీలు.. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధా నాన్ని గట్టిగా అడగలేక పో తు న్నారు. అందుకోసం సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలు, కూలీలకు అవగాహన కల్పించేందుకు పూనుకున్నట్లు తెలిపారు. కావున ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత గ్రామీణ ప్రజల పై ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, కమిటీ సభ్యులు వెంకీ, ఈరన్న, ప్రసాద్, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో పనిచేయించాల్సిన బాధ్యత కమిషనర్,ఎమ్మెల్యే దే - మున్సిపల్ వైస్ చైర్మన్



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులతో పనిచేయించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే దే అని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ లో కమిషనర్ నుంచి అటెండర్ వరకుఉద్యోగులంతా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తీసుకువచ్చిన వారేనని, ఆ ఉద్యోగులతో పని చేయించాల్సిన పూర్తి బాధ్యత ఎమ్మెల్యే దేనని వివరించారు. పని చేయని ఉద్యోగులను ఎందుకు ఇంకా కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరుకు రావడానికే ఉద్యోగులు భయపడుతున్న పరిస్థితి ఉందని తెలిపారు. మున్సిపల్ ఉద్యోగుల ప్రక్షాళన మొదలు పెట్టాల్సిన పక్షంలో ఎమ్మెల్యే వరదరాలరెడ్డి అనునాయల నుండే మొదలుపెట్టాలని తెలిపారు. ఓ మున్సిపల్ శానిటేషన్ వర్కర్ మున్సిపాలిటీలో జీతం తీసుకుంటూ విధులు మాత్రం ఎమ్మెల్యే వద్ద నిర్వహిస్తున్నారని అదేవిధంగా ఎమ్మెల్యే పిఏ మున్సిపాలిటీ, ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ పనులు మాత్రం ఎవరి వద్ద చేస్తున్నది తెలియదా అని ప్రశ్నించారు. ఇంకో అధికార పార్టీ నాయకుడు కమిషనర్ కు వాహనం ఏర్పాటుచేసి డీజలు డ్రైవర్లను ఏర్పాటు చేయకుండా మున్సిపాలిటీపై భారం వేస్తున్నారని విమర్శించారు. పెట్రోల్ బంకులో అవినీతికి పాల్పడిన ఉద్యోగిని ఎమ్మెల్యే పదేపదే సస్పెండ్ చేయాలని పేర్కొనడం సరికాదని, అతను ఎవరెవరికి అయితే అప్పుగా ఇచ్చాడో వారిని పిలిపించి కొంత సమయం ఇచ్చి ఆ కోటి 20 లక్షల రూపాయల మొత్తం రికవరీ చేసి అతనిని సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు.

# గురువే కసాయిగా మారిన వేళ..

## పాఠశాలలో పైశాచికం

## డ్రిప్ పైపుతో దళిత విద్యార్థిపై దాడి

## ఉపాధ్యాయుడికి

## వంత పాడిన ప్రధానోపాధ్యాయుడు

## న్యాయం చేయాలంటూ

## తల్లిదండ్రుల ఆందోళన





**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా వేముల మండలం వేముల లో ఉన్నటువంటి వేముల జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడు అమానుషంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత విద్యార్థి కార్తీక్?ను ఉపాధ్యాయుడు మహేశ్వర్?రెడ్డి డ్రిప్ ప్లాస్టిక్ వైరు తీసుకొని వీపు కందిపోయేలా చితకబాదిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది.వేముల ఎస్సీ కాలనీకి చెందిన కొవ్వూరు నాగమణి నాగరాజు దంపతుల కుమారుడు కార్తీక్ స్థానిక జడ్పీ హైస్కూల్లో చదువుతున్నాడు. బుధవారం పాఠశాలకు వెళ్లిన కార్తీక్ అల్లరి చేస్తున్నాడంటూ ఉపాధ్యాయుడు మహేశ్వర్?రెడ్డి తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్రిప్ పైపుతో వరుసగా కొట్టడంతో విద్యార్థి వెన్నెముక భాగం వాపుకు గురైంది. ఈ విషయం ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు వెళ్లి ప్రశ్నించారు. అయితే ఉపాధ్యాయుడు సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తించడంతో పాటు కులం పేరిట దూషించాడని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. దీనికి తోడు ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి కూడా ఉపాధ్యాయుడి వైపే వంతపాడినట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో ఆగ్రహించిన కార్తీక్ తల్లిదండ్రులు, బంధువులు పోలీస్ స్టేషన్?కు చేరుకుని ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించారు. అయితే అక్కడ ఎస్సై అందుబాటులో లేకపోవడంతో వారు నిరీక్షించాల్సి వచ్చింది. తమ బిడ్డపై దాడి చేసిన ఉపాధ్యాయుడు మహేశ్వర్?రెడ్డి, అతనికి మద్దతుగా నిలిచిన ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత కల్పించాల్సిన ఉపాధ్యాయులే హింసకు పాల్పడటం ఆందోళనకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈ సంఘటన పై కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్,వేముల మండలం విద్యాశాఖ అధికారి రఫీక్ నీ వివరణ అడగగా జరిగిన సంఘటన తమ దృష్టికి వచ్చింది అని,ఒక కమిటీని నియమించి చర్యలు తీసుకుంటాం అని అన్నారు.హెడ్ మాస్టర్ నాగిరెడ్డి నీ వివరణ అడగగా దాటవేశారు.గతం లో కూడా ఈ పాఠశాల పై పలు అభియోగాలు రావడం జరిగింది.ఇప్పటికైనా పై అధికారులు దృష్టి పెట్టి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అలాగే ఉపాధ్యాయులు పిల్లల పై వివక్ష లేకుండా చదువు చెప్పాలి అని పలువురు కోరుతున్నారు.

# విద్యా సంస్థల పరిధిలో సిగరెట్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## -- బాపట్ల పట్టణ సీఐ రాంబాబు హెచ్చరిక



**బాపట్ల జనవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ..** విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు స్పష్టం చేశారు. విద్యా సంస్థల పరిధిలో సిగరెట్లు, పొగాకు, గుట్కా వంటి మత్తు పదార్థాల విక్రయం చట్టవిరుద్ధమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానాతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన ఘాటుగా హెచ్చరించారు.ఈగల్ ఐజీపీ ఆకే రవి కృష్ణ, బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సూర్యలంక రోడ్డులోని స్కూల్, కాలేజీల సమీప ప్రాంతాల్లో విద్యా సంస్థలకు అతి దగ్గరగా సిగరెట్లు విక్రయిస్తున్న దుకాణాలపై ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో,విద్యా సంస్థల చుట్టూ 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం పూర్తిగా నిషేధం అయినప్పటికీ, నిబంధనలు ఉల్లంఘించిన పలువురు దుకాణదారులు పోలీసుల దృష్టికి వచ్చారు.అలాంటి దుకాణదారులకు తక్షణమే జరిమానాలు విధించి హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ,విద్యార్థులను మత్తుకు బానిసలుగా మార్చే ప్రయత్నాలను ఏమాత్రం సహించబోము. స్కూల్స్, కాలేజీల చుట్టూ 100 మీటర్ల దూరంలో సిగరెట్లు, గుట్కా అమ్మితే కఠిన చర్యలు తప్పవు. ఇకపై కూడా నిరంతర తనిఖీలు కొనసాగుతాయి” అని స్పష్టం చేశారు.అలాగే,బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే జరిమానా విధించబడుతుందని,విద్యా సంస్థల పరిసరాలను పొగాకు రహిత ప్రాంతాలుగా మార్చడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలు, దుకాణదారులు సహకరించాలని సీఐ రాంబాబు పిలుపునిచ్చారు.

# డి ఈఓ ప్రెస్ నోట్ విడుదలచేయాలి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు...** విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు కోసం ఇంస్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ల చేత విద్యాసంస్థలు ముందస్తు ప్రమోషన్లు చేయకూడదని డీఈఓ గారు ప్రెస్ నోట్ విడుదల చేయాలి.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇంస్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్స్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం చేసిన ముందస్తు ప్రమోషన్ వీడియోలను వెంటనే తొలగించాలి.ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ శాఖ ఆధ్వర్యంలో డీఈఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విద్యా సంవత్సరం 2025 -2026,పూర్తి కాకనే 2026-2027, విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే ఇంస్టాగ్రామ్ ల ద్వారా ముందస్తు అడ్మిషన్స్ ప్రచారం నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతిభ భారతి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని బహిరంగ ప్రదేశాల్లో ప్రకటనలు మరియు ప్రమోషన్లు చేయడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం. కానీ కొంతమంది యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ పాఠశాల, గురించి ఏటువంటి విషయాలు తెలుసుకోకుండా అక్కడ మంచి విద్య లభిస్తుందా ? అన్ని వసతులు ఎలా ఉన్నాయి ? వంటి విషయాలు తెలుసుకోకుండా విద్య సంస్థలు ఇచ్చే లాభాలు కోసం ఇలా పాఠశాల, రంగు రంగులుగా ఎడిటింగ్ చేసి ఉన్నవి లేనివి చెప్పి వీడియోను ప్రమోట్ చేస్తున్నారు.దానిని విద్యార్థులు, తల్లిదండ్రులు చూసి నిజమేనని నమ్మి మోసపోతున్నారు. పాఠశాలలో చేరిపించిన తర్వాత పూర్తిస్థాయిలో బోధన చేయలేని ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకొని కనీస సౌకర్యాలు లేని పాఠశాలలో, విద్యార్థులు చేరి అధిక ఫీజులు కట్టలేక ఆత్మహత్యలకు చేసుకుంటున్నారు. ఇలా ఫేక్ ప్రమోషన్లు ఇంస్టాగ్రామ్ లో చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం తరపున కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హిరణ్య, యునస్ వలి తదితరులు పాల్గొన్నారు.

# “అడవికి నిప్పు--మనవాళ్లకు ముప్పు”

## మందలపల్లిలో అటవీ శాఖ అవగాహన కార్యక్రమం




**మడకశిర, జనవరి 21 (ప్రజా జ్యోతి): మడకశిర ఇన్చార్జ్...** గుడిబండ మండలంలోని మందలపల్లి అడవిలో ఇటీవల పెరుగుతున్న అగ్ని ప్రమాదాల నేపథ్యంలో, అటవీ శాఖ చొరవతో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. “అడవికి నిప్పు -- మనవాళ్లకు ముప్పు” అనే నినాదంతో హొట్టెబెట్ట ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమానికి అటవీ అధికారి మహాదేవప్ప నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అడవిలో పొగ తీయడం, చెట్ల కింద నిప్పు పెట్టడం వంటి చర్యలు వన్యప్రాణులకు, పర్యావరణానికి, మనుషులకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలి” అని హెచ్చరించారు. అగ్ని ప్రమాదాల కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన గ్రామంకు వివరించారు.వన్యప్రాణి పరిశీలకుడు షౌకత్, ఇతర అటవీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, అడవిని కాపాడటంలో తాము సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. “ఇలాంటి కార్యక్రమాలు మాకు చైతన్యం కలిగిస్తున్నాయి. అడవిని మనం కాపాడుకుంటేనే భవిష్యత్తు సురక్షితం” అని ఒక గ్రామస్థుడు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో అటవీ సంరక్షణపై అవగాహన పెంచడంలో కీలకంగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు. అటవీ శాఖ తరఫున ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు కోరారు.

# ఏజెన్సీలో పెద్ద పులి సంచారం





**బుట్టాయగూడెం జనవరి21(ప్రజాజ్యోతి):-** బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతంలోని పెద్దపులి తిరుగుతుందన్న వార్తతో ఏజెన్సీ ప్రాంతం వాసులు ఒక్కసారిగా భయాందోళనలోకి గురవుతున్నారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పందిరిమామిడిగూడెం గ్రామానికి చెందిన గోగుల రవీంద్రారెడ్డి తన అన్న ఇద్దరూ కలిసి బుధవారం ఉదయం తాటికల్లు సేకరణ కోసం తాటిచెట్టు ఎక్కారు.తాటి చెట్టు పైనున్న రవీంద్రారెడ్డికి పులి కనిపించిందని ఈ విషయాన్ని తన అన్నను పిలిచి చెప్పగా అది వెనుకకు తిరిగి గట్టిగా గాండ్రించిందని చెప్పారు.అనంతరం అది అడవిలోకి వెళ్లిపోయిందని స్థానికులు చెబుతున్నారు.ఇంకా కొంతమందికి కనిపించిందని గ్రామస్తులు చెబుతున్నారు .ఈ సంఘటనతో ఏజెన్సీ ప్రాంత వాసులందరూ ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి అయ్యారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పులి కాలిము ద్రను పరిశీలించారు.దాని పాదముద్ర సుమారు 9 అంగుళాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఇది పెద్ద పులి కి సంబంధించిన కాలిముద్ర అని అన్నారు.ఈ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు,గుబ్బల మంగమ్మ గుడికి వెళ్ళే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు.ఎవరుకూడా రాత్రివేళ బయటకు రాకుండా ఉండాలని అన్నారు.అలాగే పులికి ఎటువంటి హానీ కలిగించవద్దని కోరారు.ఉన్నతాధికారులకు తెలియజేసి పులిని గుర్తించి పట్టుకోవడానికి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కన్నుల పండుగగా జరిగిన సీతారామ కళ్యాణం



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...**కడప నగరంలో అయోధ్య రామ మందిర సేవ సమితి వారి ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్స్ లో శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది భక్తజనుల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వం విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. భక్తులు, యువతీ, యువకులు, అన్ని వర్గాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

## కృష్ణ కాలువలో జారిపడి యువకుడు గల్లంతు



### గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ బృందాలు

**బాపట్ల జనవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)..** బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన మిక్కిలి శరత్ బాబు గ్రామ పరిధిలోని కృష్ణ కాలువలో జారిపడి పడిపోయిన ఘటన కలకలం రేపింది. ఘటన సమాచారం అందుకున్న వెంటనే బాపట్ల ఆర్డీవో గ్లోరియా, మండల తహసీల్దార్ షేక్ సలీమా ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.వారి ఆదేశాల మేరకు కాలువ వద్దకు రెస్క్యూ టీం బృందాలను పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు. కాలువలో ప్రవాహం ఎక్కువగా ఉండటంతో శరత్ బాబును గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. స్థానికులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది ఘటన స్థలంలో మోహరించి గాలింపు చర్యలకు సహకరిస్తున్నారు.ఈ ఘటనపై గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన రూరల్ సీఐ కృష్ణయ్య



**బద్వేల్ జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్)..** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం లోని సుదర్శన్ ఆశ్రమం సమీపంలో జాతీయ హైవేపై సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాటికి జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన నెంబర్ ప్లేట్లు, వాహనాల రికార్డును ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్సు ఉండి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి గాని మొబైల్ మాట్లాడుతూ గాని వాహనాలు నడపరాదన్నారు వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

## వెలుగు సిబ్బందికి సూచనలు చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాస్ మూర్తి



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 21: మడకశిర ఇన్చార్జ్...** గుడిబండ మండల కేంద్రంలో వెలుగు సిబ్బంది, ఆనిమేటర్లతో జరిగిన సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు, ఈ నెల 23న మడకశిరలో నిర్వహించనున్న ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ హాజరవుతారు.డా. శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ, “ప్రతి లబ్ధిదారుడు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా వెలుగు సిబ్బంది కృషి చేయాలి. ఇది సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచే కార్యక్రమం” అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా వీరశైవ లింగాయత్ సంఘ అధ్యక్షుడు దుర్గేష్, క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు, ఎంపీటీసీ శశిధర్, లాయర్ శివకుమార్, భీమ్రాజు, జై రామప్ప, భోజరాజు, మాస్ రంగా, మారుతి, శ్రీకాంత్, భరత్, హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఏసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్య సేవలకు కొత్త ఊపిరి

# ఉచిత హోమియో శిబిరాన్ని ప్రారంభించిన చిర్రి బాలరాజు


**ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.**

**జనవరి..21.. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి )ఎ...** మండల కేంద్రమైన బుట్టాయగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.?ఎమ్మెల్యే ప్రసంగంలోని ?అట్టడుగు వర్గాలకు వైద్యం సమాజంలో వెనుకబడిన, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.?హోమియోపతితో సంపూర్ణ ఆరోగ్యం ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియోపతి వైద్యం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, మరియు గ్యాస్ట్రిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తు ఒదని ఆయన వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసుకోకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని మారుమూల గ్రామాల్లో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తామని వైద్య అధికారులు వెల్లడించారు.ఈ లో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, గ్రీనర్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, తీగల గోపాలకృష్ణ, ప్రభు త్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి.

**గుంతకల్లు జనవరి 21 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 16వ వార్డులో ఉన్న శ్రీ మార్కండే శ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మార్కండే య జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నా రు. ఆయనకు చిన్నారులు ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ ఇంతటి ఘన స్వాగతం పలికిన పిల్లల కు కమిటీ సభ్యులకు నా కృతజ్ఞతలు మరియు పిల్లల ప్రతిభకు అభినందనలు. అదేవిధంగా పిల్లలను భరతనాట్యం, ఆటపాటలు నేర్పుతున్న టీచర్ ని కూడా అభినందిస్తూ వారికి ప్రోత్సాహ కంగా గాను 10000 రూపాయ లు ఆర్థిక సహాయం అందిస్తు న్నాను.ఈ మార్కండేయ స్వామి మనకు ఆదర్శం భక్తి ఉంటే మృత్యువును కూడా జయించవచ్చు అని నిరూపిం చిన వారే మన మార్కండేయ స్వామి,మన పద్మశాలియోల గత ఆహ్వానంలో మార్కండే య కళ్యాణమండపం రాలేక పోయాను అదే రోజు శ్రీ నెట్టి కంటి ఆంజనేయ స్వామి కలిశ ప్రతిష్ట ఉండడ ంతో కుదరలేదు అని,ఇకపై మీ ప్రతి ఆహ్వాని మన్నించి ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం తో సహా విచ్చేస్తా మని హామీ ఇస్తున్నారు. అదేవిధంగా శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మా ఎమ్మెల్యే తరపున మా కుటుంబం తరపున 50, 000 వేల రూపాయలు విరాళం ప్రక టించారు. పద్మశాలియులకు ఎల్లవేళలా తమ వంతు సహాయం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, గుంతకల్ మున్సిపల్ స్టాండింగ్ కమిటీ బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణ, టిడిపి నాయకులు నందీశ్వర్, పజ్జు, అంజలీదేవి మరియు భక్తాదులు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.



## అరినం అక్కివలస లో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**ఎచ్చెర్ల ,ప్రజాజ్యోతి న్యూస్ :**ఎచ్చెర్ల మండలం అరినం అక్కివలస గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువులకు చికిత్స చేసి టీకాలు వేసి ఆరోగ్య సలహాలు అందజేశారు. రైతులకు బీమా , పశుగ్రాస సహాయం వంటి ప్రోత్సాహకాలు అందించారు. తద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని డాక్టర్ రమణ తెలిపారు. అనంతరం 1962 వెటర్నర్ అంబులెన్స్ లో ఉన్న మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ అంబులెన్స్ డాక్టర్ లక్ష్మీ ప్రసన్న పాడి రైతులకు పాలు దిగుబడి పెంపు కోసం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి. ఏ శ్రీనివాస రావు , ఎల్.ఎస్. ఏ నవీన్ కుమార్ ,వెటర్నరీ అంబులెన్స్ స్టాఫ్ ,గోపాల మిత్రులు పాల్గొన్నారు. ఇటువంటి పశు ఆరోగ్య శిబిరాలు వల్ల పాడు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇజితెమ కార్యక్రమానికి సెలవు ప్రకటించాలి



**జనవరి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ..జాతీయ స్థాయిలో జరుగుతున్న ‘ఇజితెమా’ కార్యక్రమానికి 24వ తేదీన స్థానిక సెలవు దినముగా ప్రకటించాలని, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రాతినిధ్యం చేసిన ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. జాతీయ స్థాయిలో జరుగుతున్న ‘ఇజితెమా’ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల ముస్లిం సోదరులు అందరు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమమునకు సుమారు 15 లక్షల ముస్లిం సోదరులు హాజరవుతున్న దృష్ట్యా కడప జిల్లాలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఉన్న అన్ని ఉర్దూ పాఠశాలలకు సెలవు జనవరి 24వ తేదీ శనివారం ప్రకటించవలసిందిగా కోరుతూ కడప జిల్లా డీఈఓ షంషుద్దీన్ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎస్టియు స్టేట్ మైనార్టీ కన్వీనర్ ఎస్ మజహరుల్ హక్, పిఎస్టియు జిల్లా అధ్యక్షుడు పీవీ సుబ్బారెడ్డి మరియు రామాపురం మండలం పిఎస్టియు అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అయుబ్ పాల్గొని డిఇ వో కి మెమోరాండం ఇవ్వడమైనది. దీనిపై ఆలోచించి తగు నిర్ణయము తీసుకుంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీవీ సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ - నబిన్ .






**జనవరి 21.. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) ..**ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం తరపున జీలుగుమిల్లి మండల బీజేపీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా గుడ్ల రాంబాబు మాట్లాడుతూ, నితిన్ నబిన్ గారి వంటి యువ మరియు దార్శనికత కలిగిన నాయకుడిని జాతీయ అధ్యక్షుడిగా నియమించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. క్రమశిక్షణతో కూడిన నాయకత్వం నితిన్ నబిన్ ప్రత్యేకత అని పేర్కొంటూ, ఆయన నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కొత్త విజయాలు సాధిస్తుందని గుడ్ల రాంబాబు అన్నారు. దేశాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గతంలో బీహార్ మంత్రిగా మరియు ఛత్తీస్?గఢ్ రాష్ట్ర ఇంచార్జ్‌గా ఆయన చూపిన చొరవ, పార్టీని విజయపథంలో నడిపిన తీరు అమోఘమని కొనియాడారు. ?రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో పోలవరం నియోజకవర్గంతో పాటు, దేశవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి మరియు పార్టీ పటిష్టతకు తమ వంతు కృషి చేస్తామని ఆయనందర్భంగా స్పష్టం.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి - దువ్వూరు ఎసచవతీతీచ ధనుంజయుడు



**దువ్వూరు,జనవరి 21 (ప్రజా జ్యోతి )** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో దువ్వూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి వద్ద రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం బుధవారం ఎసచవతీతీచ ధనుంజయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు.వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్?పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని ఎసచవతీతీచ కోరారు.

# అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శివ నారాయణ శర్మ





**మదనపల్లి జనవరి 21 ప్రజా జ్యోతి** ..అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్గా శివ నారాయణ శర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ముందుగా నూతన సంయుక్త కలెక్టర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను గౌరవపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ తో పలు విషయాలు చర్చించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో ఛాంబర్ లోకి ఆహ్వానం పలకగా నూతన సంయుక్త కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, అధికారుల సహకారంతో అన్నమయ్య జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా నిలబెట్టేందుకు కృషి చేస్తానన్నారు.నూతన సంయుక్త కలెక్టర్ ను మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆరచవతీతీచ మధుసూదనరావు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి పట్టణంలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ - రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోండి

**దువ్వూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న - మైదుకూరు ఏడిఏ కృష్ణ మూర్తి**




**దువ్వూరు, జనవరి 21 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని దువ్వూరు గ్రామంలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమంకు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మూర్తి పాల్గొనడం జరిగింది.ఎడిఏ కృష్ణ మూర్తి మాట్లాడుతూ పసుపు, మొక్కజొన్న, పంటలో వచ్చే సమస్యలు మరియు ఆ గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు మరియు అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు గురించి కూడా వివరించారు. గ్రామము లోని రైతులు అందరూ రైతు సేవ కేంద్రం నందు పాస్ బుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ - రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలి అని తెలియజేశారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది ప్రభుత్వం ద్వారా అందించే వ్యవసాయ అనుబంధ పథకాలకు తప్పనిసరి అని తెలియజేశారు.లిప్రస్తుతం రబీ పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నది. రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ తమ పరిధి లో ఉన్న గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేస్తారని తెలియజేశారు. మినుము, మొక్కజొన్న , సజ్జలు, జొన్న రైతులు సాగుచేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పంట చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, కనీసం మద్దతు ధర,ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలుకు మొదలగు వాటికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.అనంతరం ఎడిఏ ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారులు కాంతమ్మ, రాంచరణ్ , వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట





**రూ.2.30 లక్షలతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన మంత్రి**

**రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం జనవరి 21 ప్రజా జ్యోతి** ..పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం చిన్ననర్సుపల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం పల్లె పండుగ(2.0)కింద 2.30 లక్షలతో రైతు ఏ.రాజమ్మ నిర్మించిన మినీ గోకులం షెడ్డు ను మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్విని చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం పశువుల సంక్షేమానికి ప్రతి గ్రామానికి మినీ గోకులాలను మంజూరు చేయడం జరిగిందని రైతులందరూ ఈ పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మినీ గోకులాల వల్ల పశువులు ఎండ, వాన,చలి వంటి సమస్యలకు ఇబ్బందులు పడకుండా ఆరోగ్యంగా జీవిస్తాయన్నారు. మినీ గోకులాల వల్ల పాడి రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు వివరించారు.

# గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసిన మంత్రి





**అన్నమయ్య జిల్లాకు 25 లక్షల దోసులు నట్టల నివారణ మందులు మంజూరు**

**ఈనెల 19 నుంచి 31 వరకు పశువులకు నట్టల నివారణ మందులు వేయడం జరుగుతుంది మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం జనవరి 21 ప్రజా జ్యోతి** ... గాలికుంటు వ్యాధి శోకకుండా ప్రతి ఒక్కరూ తమ పశువులు, గొర్రెలు, మేకలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బోరెడ్డిగారిపల్లెలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు 25 లక్షల దోసుల నట్టల నివారణ మందులు రావడం జరిగిందని జిల్లాలోని గొర్రెలు, మేకలు, పశువులకు తప్పకుండా నట్టల నివారణ మందులు వేసుకుని పశువులు అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామానికి పశు వైద్య అధికారులు,సిబ్బంది వెళ్లి పశువులకు వేయడం జరుగుతుం దని ఈ అవకాశాన్ని గొర్రెలు, మేకల, పశువుల యజమానులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిడి మాలకొండయ్య, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాయల్పాడు, పీలేరు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్



**మదనపల్లి, జనవరి 21 ప్రజా జ్యోతి** ...అన్నమయ్య జిల్లా గౌరవ పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని వాయల్పాడు మరియు పీలేరు పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లలోని రికార్డులను, లాకప్ రూమ్ ను మరియు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం పెండింగ్?లో ఉన్న కేసుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ పర్యటనలో ఎస్పీ పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ముఖ్య సూచనలు చేశారుస్టేషన్?కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. బాధితులకు భరోసా కల్పించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.రాత్రి వేళల్లో గస్తీ పెంచాలి. పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి.పెండింగ్?లో ఉన్న కేసులను శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు చేసి, త్వరితగతిన ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలి. మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా నేరాల ఛేదనలో వేగం పెరుగుతుందని సూచించారు.సిబ్బంది సంక్షేమ పై దృష్టి సారించాలని, ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు సూచించారు.ప్రజలకు ఎస్పీ గారి సందేశంగుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపి లు చెప్పవద్దని, ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు.గ్రామాలలోని కొత్త వ్యక్తుల గురించి లేదా అనుమానాస్పద కదలికల గురించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ శ్రీ యం.ఆర్. కృష్ణమోహన్ , పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ యుగంధర్ , ఎస్ఐ యం.లోకేష్, ఎస్ రహీం, వాయల్పాడు ఎస్ఐ శ్రీ సి. తిప్పేస్వామి గారు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,